స్థాపితము 1925 రజిష్టర్ నెం. ఎ 91

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 160 :: హైదరాబాద్, సోమవారము 19 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

జర్మనీ గ్రంథ ప్రచురణ కర్తలచే డా॥ రాధాకృష్ణకు శాంతి బహుమతి

న్యూఢిల్లీ జూన్ 18

అక్టోబరులో ఫ్రాంక్‌ఫర్టు నగరంలో జరిగే గ్రంథ ప్రదర్శనోత్సవ సందర్భంగా జర్మనీ గ్రంథ వ్యాపార సంఘంవారు భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణకు శాంతి బహుమతి నివ్వనున్నారు. అక్టోబరు 7 నుండి 9 వరకు జరిగే యీ ఉత్సవంలో ప్రపంచంలోని 2 వేల మంది ప్రచురణకర్తలు పాల్గొంటారు. భారత ప్రభుత్వం తరపున భారతీయ గ్రంథ ప్రచురణ వ్యాపారానికి ప్రతినిధిగా కేంద్ర సమాచార శాఖ గ్రంథ ప్రచురణల విభాగం డైరెక్టర్ హాజరవుతారు.

నేటినుండి 3దినాలు లావోస్ శిఖరాగ్రచర్చలు

జ్యూరిచ్, జూన్ 18: లావోస్‌లో అంతర్యుద్ధాన్ని విరమింపజేస్తూ మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు అనువుగా ఒక ఒప్పందానికి రావడానికై జ్యూరిచ్‌లో లావోస్ నాయకత్రయం నేటినుండి చర్చలు మూడు దినాలు జరుపడానికి నిర్ణయించారు. ప్రిన్స్‌బోన్‌వోం, ప్రిన్స్‌బోన్నఫామా, ప్రిన్స్ సాఫన్నవాంగ్‌లు నేడు 2 గం॥ పాటు విందు సందర్భంగా చర్చలు జరుపుకొని ఆరు అంశాలుగల అజెండా కుదుర్చుకున్నారు. ఈ అజెండా అంశాల వివరాలను జనేవా సమావేశమూ, వామోవ్‌లోని త్రైపాక్షిక సమావేశమూ చర్చించి తేల్చగలవట.

సాలాజార్‌ను మించినవాళ్లే సామ్రాజ్యాన్ని వదులుకున్నారు'

పోర్చుగల్‌కు శ్రీమీనన్ హెచ్చరిక

ఈ యేడాదిలోగా గోవా భారతీయులకు స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని ఆశాభావ ప్రకటన

బొంబాయి, జూన్ 18

"సాలాజార్ (పోర్చుగల్ ప్రధాని) కన్న గొప్ప గొప్పవాళ్లే ఎన్నెన్నో ప్రగల్భాలు కొట్టి కూడా చివరకు చేజేతులా తమ సామ్రాజ్యాల్ని తామే వదులుకున్నారు. నాటో సభ్యరాజ్యం కాబట్టి బ్రిటన్, ఫ్రాన్స్‌లనుండి పోర్చుగల్‌కు మద్దతు లభించినప్పటికీ అంగోలా సమస్యపై ఇటీవలి సమితి తీర్మానాన్నిబట్టి చూస్తే పోర్చుగల్ క్రమంగా ఏకాకి అయిపోతున్నట్లు తెలుతుంది" అని భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

కాలగతిని గమనించి సామ్రాజ్య తత్వాన్ని పరిహరించి తన క్రింది వలసలకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించాల్సిన బాధ్యత పోర్చుగల్‌ది అని కూడా శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

పోర్చుగల్ సేనలకు శిక్షణనిచ్చే నిమిత్తం బ్రిటన్ తన సేనలను పంపడానికి నిర్ణయించడమూ దానికి కామన్స్ సభ ఆమోదం తెలుపడమూ పట్ల శ్రీ మీనన్ తన తీవ్ర విచారాన్ని వ్యక్తపరిచారు.

జాతీయ గోవా ఉద్యమ సమితి ఆధ్వర్యాన సాగించబడిన గోవా సప్తాహ సందర్భంగా యీవేళ తుది దినం-గోవా ఉద్యమ 15 వ వార్షికోత్సవం-జరిగింది. 1946 లో యిదే తేదీన గోవా ఉద్యమం ప్రారంభింపబడింది. "ఈయేడే గోవా విముక్తి" అనే నినాదంతో యీ గోవా సప్తాహం నిర్వహించబడింది.

గోవన్లు అనే జాతిలేదు కాబట్టి ప్రత్యేకం గోవా సమస్య అంటూ లేదని శ్రీ మీనన్ అన్నారు. ఉన్న సమస్య ఒకటే, గోవాలోని భారతీయుల సమస్య. అది తీరనంతవరకూ భారత స్వాతంత్ర్యోద్యమం అసంపూర్ణమే అని శ్రీ మీనన్ ఉద్ఘాటించారు తమ సర్వశక్తులూ పోర్చుగల్ వ్యతిరేకోద్యమానికై కేంద్రీకరిస్తే యీ యేడాది ఆఖరులోగా గోవా విముక్తి చెందగలదని శ్రీ మీనన్ గోవా భారతీయుల నుద్దేశించి అన్నారు.

ఢిల్లీలో దివాన్ చమన్‌లాల్ (ఎం. పి) అధ్యక్షతన జరిగిన మరో గోవా ఉద్యమ సభలో 1961 చివరిలోగా గోవావిముక్తికి అన్నిచర్యలూ తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది. అంగోలాలో పోర్చుగల్ దౌర్జన్యాలు కూడా మరో తీర్మానంద్వారా నిరసించబడ్డాయి.

ఆంధ్ర ప్రదేశ్‌లో కంపెనీ శాసన వ్యవహారాలు

1961 మే మాసం వివరాలు

హైదరాబాద్, జూన్ 18

1961 మే మాసంలో మొత్తం రూ. 8,30,000/- ల అనుమతించిన పెట్టుబడితో నాల్గు ప్రయివేటు కంపెనీలు రిజిస్టరు చేయబడినాయి. ఒక ప్రయివేటు కంపెనీ లిక్విడేటు చేయబడింది. మరో మూడు కంపెనీలు పనిచేయడం మానివేసిన కారణముగా వాటి పేర్లు రిజిస్టరులో కొట్టివేశారు. ఒక పబ్లిక్ కంపెనీ-అంజుమన్ ఖాదిముల్ ముస్లిమీన్ అనే లాభాలు ఆశించని ఒక సంఘం మరో ప్రయివేటు కంపెనీ మూసివేయబడినాయి. రెండు ప్రయివేటు కంపెనీలు 1940 సంవత్సరపు కంపెనీల (సవరణ) చట్టముయొక్క 4 ఏ విభాగపు బంధనలకిత్యాగ్ పబ్లిక్ కంపెనీ అయినాయి.

ఈ సమీక్షాకాలంలో ఒక ప్రయివేటు కంపెనీపైనా, దాని డైరెక్టర్లపైనా రిజిస్ట్రారుకు వార్షిక నివేదిక, ఆయవ్యయపత్రం ప్రతులు అందజేయనందుకు దాఖలు చేసిన రెండు ఫిర్యాదుల విషయమై ఈ నెలలో కోర్టు తీర్పునిచ్చింది. పైన పేర్కొన్న కేసులలో మొత్తం రూ. 200/- ల మేరకు జరిమానాలు విధించారు.

కచార్ జిల్లా భాషా ఉద్యమ నిర్బంధితులు

293 గురిని విడుదల చేసిన

వైనం: జిల్లాలో ప్రశాంతత

సిల్చార్, జూన్ 18

కచార్ జిల్లా సిల్చార్, కరీంగంజ్, హైలాకండి తైదృష్టుంటి అస్సాం భాషా ఉద్యమ సందర్భముగా నిర్బంధింపబడిన 293 గురు సత్యాగ్రహులను నిన్న విడుదల చేశారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ న్యాయవిచారణ జరుగనున్న 68 గురు కూడ విడుదల చేయబడినారని డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆర్. కె. శ్రీ వాత్సవ తెలిపారు. ఈ 293 గురిలో సిల్చార్ జైలులో 179 గురు, కరీంగంజ్ జైలులో 42 గురు, హైలాకండి జైలులో 29 గురు విడుదలయినట్లు యుడిగి. సత్యాగ్రహులు జైళ్ళనుండి బయటికి రాగానే 10 వేల జనము స్వాగతములెచ్చి గాంధీబాగ్‌కు ఊరేగింపుగా తీసుకవెళ్ళారు. గాంధీబాగ్‌లో జరిగిన సభలో కొందరు నాయకులు ఉపన్యసించారు. కచార్ జిల్లా అన్ని ప్రాంతాలలో ప్రశాంతత యున్నట్లు యిచటికి అందిన సమాచారాల వలన తెలియచున్నది. సత్యాగ్రహ ఉద్యమాన్ని విరమించుటకు సంగ్రామ్ పరిషత్ చేసిన నిర్ణయాన్ని పునస్కరించుకొని పై విడుదలలు చేయబడ్డాయి

వేసవి సెలవులు అనంతరం సిల్చార్ పాఠశాలలన్నీ తిరిగి తెరవబడినాయి. కాని దక్షిణ అస్సాం స్కూల్ పాఠశాలల ఇన్‌స్పెక్టరు తిరిగి ఆదేశాలందు వరకు మూసి యుంచాలని ఆదేశించుటతో మళ్ళీ మూయబడ్డాయి.

ఇండియన్ టెక్నాలజీ సంస్థకు తోడ్పాటు

మేసచుసెట్సు టెక్నాలజీ సంస్థ సొంత నియమాల సడలింపు

కేంబ్రిడ్జి, మేసచుసెట్సు, జూన్ 18

ఇండియన్ టెక్నాలజీ సంస్థకు తోడ్పడటానికి మేసచుసెట్సు టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (అమెరికా) తన సొంత నియమాన్ని ఉల్లంఘించుకొని మరీ పూనుకొంటున్నది. వివిధ అమెరికన్ యూనివర్సిటీల నుంచి ఈ ఎం. ఐ. టి. సంస్థ సహాయాన్ని ప్రోది పరిచి కాన్పూర్‌లోని ఇండియన్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌కి సహాయపడటానికి పూనుకొన్నది.

కాన్పూర్ టెక్నాలజీ సంస్థ దేశములో ఒక ప్రముఖ ఇంజనీరింగ్ శాస్త్ర సంస్థగా శీఘ్రగతిని అభివృద్ధి చెందుతున్నది. ఇండియాలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నెలకొల్పిన ఇటువంటి వాట్లు సంస్థలతో ఇది చివరిది. ఇప్పుడు ఇండియాలో కొరతగా ఉన్న ఇంజనీర్లకు ఇంజనీరింగు శాస్త్ర బోధకులకు ఈ సంస్థ తయారు చేస్తుంది ఇటువంటి మిగతా మూడు సంస్థలు ఖరగ్‌పూర్, మద్రాసు, బొంబాయి నగరాలలో ఉన్నవి.

ఖరగ్‌పూర్ ఇన్‌స్టిట్యూట్ వలెనే కాన్పూర్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూటుకి కూడా ఈ అమెరికా నుంచి మంచి సహాయము లభించింది. అమెరికా ప్రభుత్వం డాలర్లుగాని, రూపాయలుగాని మొత్తం 1,50,(0,000 రూపాయల మేరకు ఈ సంస్థకు సహాయముచేసింది. ఈ మధ్య ఎం. ఐ. టి. ప్రెసిడెంటు జాలియస్ ఎ. స్ట్రాటన్ ఆ సంస్థ విద్యార్థుల - అధ్యాపకుల విందు సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయము చెప్పారు. అమెరికన్ సైన్సు యూనివర్సిటీలలో అగ్రశ్రేణికి చెందిన ఈ ఎం. ఐ. టి. ని ఈ విధంగా సహాయపడవలసిందిగా గతంలో అనేక సార్లు కోరబడినట్లు ఆయన తెలిపారు.

అయితే అట్లా కొత్త సంస్థల సూపర్ విజన్‌లో తోడ్పడటం తమ శక్తికిమించిన భారం అవుతున్నందన్న కారణముతో గతంలో ఎం. ఐ. టి. అందుకు అంగీకరించలేదని చెప్పారాయన.

ఇప్పుడు ఇండియాలో అటువంటి సహాయము చేయుమని వచ్చిన కోరిక తిరస్కరించరానంత గొప్ప సవాలూ. అవకాశమూ అయినందున తాము అంగీకరించామన్నారు. ఇప్పుడు అందుకు అనుగుణంగా వివిధ సాంకేతిక విశ్వవిద్యాలయాల సహాయాన్ని కూడగట్టుకుని ఇండియాలో టెక్నాలజీ యూనివర్సిటీ నిర్వహణలో తోడ్పడటానికి ఎం. ఐ. టి. పూనుకొన్నది ఈ విషయమైన అవసరాల పరిశీలనకు గత శీతాకాలంలో ఒక ప్రవీణుల బృందం భారతదేశంలో పరిశీలన జరిపి, కొన్ని సిఫార్సులు చేసింది. వీటినిబట్టి ఈ ప్రయత్నము జరుగుతున్నది.

పవిత్ర గృహస్థ జీవిత పరిరక్షణ

మహిళా నవజీవన్ మండల్ రజతోత్సవాలలో రాష్ట్ర గవర్నర్ శ్రీ సచార్ హితవు

హైదరాబాద్, జూన్ 18

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీభీమసేన్ సచార్ హైదరాబాదులోని మహిళా నవజీవన్ మండల్ రజతోత్సవాలను నిన్న ప్రారంభించారు. ఈ ఉత్సవాలు రెండు రోజులపాటు జరిగినవి.

ఈ సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నవజీవన్ మల్టీపర్పస్ గరల్స్ హైస్కూలుకుచెందిన కొత్తబ్లాకులకు ప్రారంభోత్సవము చేశారు. ఈ విద్యాసంస్థను మండలి నెలకొల్పి నిర్వహిస్తున్నది.

మహిళా నవజీవన్ మండల్ 1935 లో నెలకొల్పబడినది. ఈ సంస్థ అధ్వర్యాన యిప్పుడు ఒక మల్టీపర్పస్ గరల్స్ హైస్కూలు, పెద్ద గ్రంథాలయం, వయోజన విద్యాకేంద్రం ఒక సాంఘిక సేవ నిర్వహణ సంస్థ నృత్య, సంగీత పాఠశాల నిర్వహించబడుచున్న ఎ. మండల్ పర్యవేక్షణలో పెక్కు సాంఘిక సేవా కార్యక్రమములు జరుగుచున్నవి.

గవర్నర్ శ్రీ సచార్ చేసిన ప్రసంగంలో పవిత్రమైన గృహస్థ జీవితాన్ని పరిరక్షించటానికై మహిళలు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. జీవితంలో మంచిని చేకూర్చి పెట్టగల నైతిక విలువలకు యీనాడు స్థానం లేకుండా పోతున్నదని, యీ ప్రమాదం నుంచి దేశాన్ని మహిళలే రక్షించాలని ఆయన చెప్పారు. ముందు తరాలవారిలో మంచి ప్రవర్తన, మానవత్వం ప్రతిబింబింపచేసే బాధ్యత స్త్రీలదేనని గవర్నర్ పేర్కొన్నారు.

ఈరోజున దేశానికి ఇంజనీర్లు, వైజ్ఞానిక శాస్త్రజ్ఞులు కావలసియున్నారు. వారిలో మానవత్వం అంటూ లేకపోతే వారివల్ల దేశానికి ప్రయోజనమేమి వుండదని. ప్రగతి పథాన దేశం పురోగమించడానికి వీరి సేవలు సహాయకారి కాజాలవని ఆయన స్పష్టం చేశారు.

ఆహారంలో జరిగే కల్తీవల్ల దేశ ప్రజల ఆరోగ్యము చెడిపోతున్నదని, దీనిని నిరోధించుటకు గృహిణులు దీక్ష పూనాలని శ్రీ సచార్ సలహా యిచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చేసిన ఉపన్యాసంలో హిందీ భాష యీ రాష్ట్రంలో బాగా ప్రచారములోకి రావడానికి యీ మండల్ ద్వారా జరుగుతున్న కృషిని ప్రశంసించి యీ సంస్థ తాను నిర్వహిస్తున్న విద్యా సంస్థలలో హిందీ బోధనాభాషగా చేయటము ముదావహమన్నారు.

ఈ కార్యక్రమానికి ముందు మండల్ అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతాగుప్తా రాష్ట్ర గవర్నర్‌కు, ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పి, సంస్థ ఆశయాలను, లక్ష్యాలను వివరించారు.

సంస్థ కార్యదర్శిని శ్రీమతి సీతా యువీర్ అందచేసిన నివేదికలో మండల్ గత పాతికేళ్ళలో సాధించిన విజయాలను పేర్కొన్నారు.

గవర్నర్ సతీమణి శ్రీమతి లలితా సచార్ పిల్లలకు బహుమతిప్రదానం చేశారు

రజతోత్సవాలు జయప్రదము కావాలని రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, ప్రధాని నెహ్రూ, ఉత్తర ప్రదేశ్ పశ్చిమ బెంగాల్ గవర్నర్లు, కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి డా॥ బి. పి. కర్మార్కర్ ప్రభృతులు శుభాకాంక్షలు పంపారు.

ఎమ్. ఎస్‌సి. జియాలజీ, లైబ్రేరియన్‌షిప్ డిప్లొమా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 18

ఉస్మానియా విశ్వవిద్యాలయం గత మార్చిలో నిర్వహించిన ఎమ్. ఎస్‌సి. జియాలజీ ప్రీవియస్, ఫైనల్ లైబ్రేరియన్ షిప్ డిప్లొమా ఫలితాలు దిగువనీయబడినవి.

ఎమ్. ఎస్‌సి. జియాలజీ

ప్రీవియస్: 48 49 50 52 53 54 56 57 58 59 60 61 62 63.

ఫైనల్: మెరిట్ వారీగా ప్రథమశ్రేణి: 169 ఎమ్ ఎస్. విజయ రాఘవ, 180 చంద్రకాంత్, 177 ధూలప్ప, 179 జి. క్రిస్టఫర్, 175 ఎ. ఆర్. జయప్రకాశ్, 172 బి. సత్యనారాయణ.

ద్వితీయ శ్రేణి: 170 71 74 76 78 81 88.

తృతీయ శ్రేణి: 182 84.

178 నంబరు అభ్యర్థి ఫలితం తర్వాత ప్రకటింపబడును.

లైబ్రేరియన్ షిప్ డిప్లొమా

ద్వితీయ శ్రేణి: 2 3 5 7 10 15 16 19 25 31.

పాస్: 1 4 6 8 13 14 18 20 22 23 24 26 27 28 29 33.

ఇటాలియన్‌లో ప్రొఫిషియన్సీ డిప్లొమాలో 1 నంబరు అభ్యర్థి మాత్రమే నెగ్గారు.

అణుపరీక్షల నిషేధం గురించిన సోవియట్ మెమొరాండం

అంగీకార యోగ్యంకాని అల్టిమేటంవలె ఉన్నదని అమెరికా ప్రతినిధి విమర్శ

జెనీవా, జూన్ 18

ప్రెసిడెంటు కెనడీకి వియన్నాలో ప్రధానికృశ్చేవ్ అణ్వాయుధ పరీక్షల నిషేధం గురించి అందజేసిన మెమొరాండం అంగీకార యోగ్యంకాని అల్టిమేటం వంటిదని అమెరికా అన్నది.

జెనీవా అణు పరీక్షల నిషేధ సమాలోచనలలో అమెరికా ప్రతినిధి వర్గం నాయకుడు ఆర్థర్ డీన్ గురువారంనాడు ఈ అభిప్రాయము వెలిబుచ్చారు.

ఈ సమావేశంలో సోమవారము నాడు చదివి వినిపించబడిన కృశ్చేవ్ మెమొరాండం, ఇదివరకు సోవియట్ చేసిఉన్న అంగీకార యోగ్యం కానిప్రతిపాదనలన్నిటిని అంగీకరించాలని పట్టుబడుతున్నదని శ్రీ డీన్ పేర్కొన్నాడు సోమవారంనాడు సోవియట్ ప్రతినిధి సర్గాయ్ పిక్స్ ఈ మెమొరాండం చదివి వినిపించారు. దీనినిబట్టి కృశ్చేవ్ విడిచిపెట్టిన ఇక ఒకే ఒక మార్గాంతరము ఉన్నది. ప్రతిష్టంభన ఏర్పడిన ఈ పరీక్షల నిషేధ సమాలోచనలను ఇంతకాలం తరువాత, ఇంతకంటే విస్తృతమయిన మరింత చిక్కులతో కూడిన నిరాయుధీకరణ సమాలోచనలలో కల్పివేయడమే ఆమార్గం అని శ్రీ డీన్ అన్నారు.

పశ్చిమ రాజ్యాల వారు 18 కన్సెషన్‌లు యిచ్చినా, సోవియట్ యూనియన్ ఒక్క సందర్భంలోకూడా సమాధానం చూపకపోవడాన్నిబట్టి అణ్వాయుధ పరీక్షల నిషేధానికి ఒప్పందాన్ని కుదుర్చుకోరాదన్న కృతనిశ్చయంతో సోవియట్ యూనియన్ కూర్చున్నట్లు కనబడుతున్నదని శ్రీ డీన్ అన్నారు.

నిజానికి గత మూడుమాసాల్లోనూ సోవియట్ యూనియన్ పూర్వము కంటే మరి మూడుడుగులు వెనక్కు వేసిందని అమెరికా ప్రతినిధి చెప్పారు.

1. కనిపెట్టటం కష్టం అయ్యే పరీక్షల మారుతోరియమును నిరవధికముగా పొడిగించాలన్న సోవియట్ యూనియన్ కోరిక.

2. సంధి సంతకాలు జరిగిన తరువాత నాలుగేళ్ళవరకు తనభూ జరుగరాదన్న సోవియట్ పట్టుదల.

3 ఇది వరకు ఒకేఒక తటస్థదేశపు అధికారి పాలనలో తనభువ్యవస్థఉండాలని ఒప్పుకొని, ఇప్పుడు దానికిబదులు వీటోఅధికారంఉండే ముగురు సభ్యుల పాలకవర్గం కావాలన్న సోవియట్ కొత్త కోరిక.

ఈ మూడూ సోవియట్ యూనియన్ వేసిన వెనుకడుగులు.

ఇటువంటి పాలకవర్గం ఉంటే సోవియట్ ప్రయోజనాలకు భంగంఉండదన్న హామీ ఉంటుందని చెబుతూ సోవియట్ ప్రతినిధి దీన్ని సమర్థిస్తున్నాడని శ్రీ డీన్ అన్నారు.

అట్లా జరిగితే కంట్రోళ్ళ పని యావత్తూ సోవియట్ యూనియన్ చేతులలో పడిపోతుందని మాత్రమే ఊహించగలమని శ్రీ డీన్ అన్నారు.

అమెరికా, బ్రిటన్‌లు సమాలోచనలు విరమించవనీ, ఇంతవరకు పశ్చిమ రాజ్యాలు అనేక కన్సెషన్‌లు చూపినవనీ శ్రీ డీన్ నొక్కి చెప్పారు సోవియట్ యూనియన్ అభ్యంతరాలను తీర్చడానికి తాము చేసిన ప్రయత్నాలను కూడా ఆయన వివరించారు.

తమను అభిమానిస్తున్న ప్రజలపట్ల ముఖ్యంగా సమాజంపట్ల తమకు గల గురుతర బాధ్యతల్ని గుర్తించి వ్యవహరించాల్సిందిగా డా॥ ప్రసాద్ ఫిలిం పరిశ్రమలవారిని కోరారు.

ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభలు:

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల అవసరం

ఒప్పందాన్ని సుస్థిర పరచాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం తయ్యారీ

హైదరాబాద్, జూన్ 18

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నీటి అవసరాలు 1951 ఒప్పందపు కేటాయింపులలో చెక్కుకు వచ్చినవే కాబట్టి ఆ ఒప్పందాన్ని స్థిరపరచి శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు తక్షణం మంజూరీఇవ్వాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ద్వితీయ రాజకీయ మహాసభల్లో కేంద్రాన్ని కోరుతూ తీర్మానం ఆమోదించబడగలదని తెలుస్తున్నది.

రేపు భువనగిరిలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభించగల రాష్ట్ర కాంగ్రెసు ద్వితీయ రాజకీయ మహాసభలలో ప్రతిపాదనకై పి. సి. సి. కార్యవర్గం యీ రాత్రికి ఎనిమిది తీర్మానాల్ని సిద్ధపరచింది. ఒరిస్సా మధ్యాంతర ఎన్నికలలో కాంగ్రెసు విజయాన్ని పేర్కొని ఉత్కళ ప్రజలను అభినందిస్తూ ఒక తీర్మానం సిద్ధపరుచబడింది. రామన్న ఎన్నికలకు సంబంధించిన మరో తీర్మానంలో కాంగ్రెసుకే ఓటు చేయండి అను ప్రచారాన్ని పి. సి. సి ప్రారంభించి కాంగ్రెసు ఆశయాలు, కార్యక్రమాలు ప్రచారం చేయాలని సూచించబడింది ప్రథమ, ద్వితీయ ప్రణాళికలలో ఆంధ్రప్రదేశ్‌కు ఎట్టి భారీ పరిశ్రమల్ని కేటాయించకుండా చూపిన వివక్షణను తొలగించి, యీ ప్రాంతీయ అసమానత్వం తొలగింపునకై ప్లానింగ్ కమిషన్, కేంద్రప్రభుత్వములను మరో తీర్మానంద్వారా అభ్యర్థించడం జరుగగలదు. రైవాదు రాక్రమణను నిరసిస్తూ, అంగోలాలో పోర్చుగీసు దౌర్జన్యాలకు నాటో రాజ్యాల మద్దతునట్లు నిరసన తెలుపుతూ, గోవా స్వాతంత్ర్యాన్ని ఆశిస్తూకూడా తీర్మానాలు తయారు అయ్యాయి.

పండిత పంత్ తదితర నాయకుల మృతిపట్ల సంతాప తీర్మానం ఒకటి ఆమోదింపబడుతుంది.

రాజకీయ మహాసభల సందర్భముగా ఏర్పాటైన పారిశ్రామిక ప్రదర్శనానికి యీ సాయింతము భువనగిరిలో లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రారంభోత్సవము జరిపారు.

నదీజలాల వివాదంపై గల తీర్మానంలో కృష్ణా, గోదావరీ జలాల వినియోగమునకు ఆంధ్రప్రదేశ్‌కుగల సహజ సౌలభ్యాల్ని నిరాకరిస్తే దేశాహార స్వయంసమృద్ధతా కృషికి ముప్పు వాటిల్ల గలదని హెచ్చరించబడుతున్నది.

కంట్రోలు వ్యవస్థ విధానాలు రూపొందించే కంట్రోలు కమిషన్‌లో సోవియట్ కూటమికి సమాన ప్రాతినిధ్యం ఇవ్వటానికి అంగీకరించటము అటువంటి ప్రయత్నాలలో ఒకటి అన్నారు.

సోవియట్ యూనియన్‌లో ప్రత్యక్ష తనిఖీ సంఖ్యను ఏడాదికి 12 కి తగ్గించగల ప్రతిపాదనను కూడా తాము చేసిన సంగతిని శ్రీ డీన్ జ్ఞాపకము చేశారు.

భూగర్భ పరిశోధనల కోసమని జరిపే భూగర్భ అణు పరీక్షల వలన ఏ పక్షానికీ అదనపు ఆయుధ ప్రయోజనం కలుగకుండా రక్షణలు ఏర్పాటటానికి అంగీకరించటములో పశ్చిమ రాజ్యాలు మరొక కన్సెషన్ ఇచ్చినవి

సోవియట్ యూనియన్ ఇప్పుడు అనుసరిస్తున్న పూర్తి విరుద్ధవిధానము, రాజీరహిత వైఖరి దాని ప్రతిష్ఠకు ప్రయోజనాలకు నష్టమని వారు గుర్తించవలసి ఉంటుందని శ్రీ డీన్ అన్నారు.

"సోవియట్ యూనియన్ ఇప్పటి తన వైఖరిని పూర్తిగా మార్చుకొని ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో వ్యవహరించటానికి సిద్ధపడినప్పుడే తాము అణ్వాయుధ పరీక్షల నిషేధాన్ని, పూర్తి నిరాయుధీకరణనూ గట్టిగా కోరుతున్నానని చెప్పుకునే సోవియట్ మాటలను ఎవరయినా నమ్ముతారు."

ప్రభుత్వానికే ఫిలిం సెన్సారింగ్ అధికారం

ప్రజా సంక్షేమం దృష్ట్యా అవసరమని రాష్ట్రపతి డా॥ ప్రసాద్ సూచన

బొంబాయి, జూన్ 18

దేశ ప్రజాసంక్షేమంద్రష్ట్యా ప్రభుత్వమే తన విధ్యుక్త ధర్మముగా చలన చిత్రాల సెన్సారింగ్‌ను చేపట్టాలని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడు యిక్కడ సూచించారు.

సెన్సారింగ్ అధికారాన్ని ప్రభుత్వమే చేపట్టినంత మాత్రాన ఫిలిం పరిశ్రమ తప్పక దెబ్బతింటుందని భయపడాల్సిన హేతువేమీ లేదని కూడా డా॥ ప్రసాద్ అన్నారు.

ఈవేళ డా॥ ప్రసాద్ బిర్లా థియేటరులో "ఫిలిం ఫేర్" బహుమతులను పంచిపెట్టారు.

సెన్సారింగ్ పింటే ఫిలిం పరిశ్రమకు ఎన్నడూ ఇష్టంలేదన్న విషయము తెలుసుకొని తాను ఆశ్చర్యపోయానని, కొంత చింతపడ్డానని కూడా డా॥ ప్రసాద్ తన ప్రసంగములో తెలిపారు. సెన్సారింగ్‌ను సాధ్యమైనంత వరకూ నిష్ప్రయోజనము చెయ్యాలని ఫిలిం పరిశ్రమవారు ప్రయత్నిస్తారని తెలుసుకొని బాధపడ్డానని ఆయన ప్రస్తావించారు.

ఫిలింఫేర్ బహుమతులు ప్రతియేటా ప్రఖ్యాతికివస్తూ ఫిలిం పరిశ్రమ స్థాయిని పెంచడానికి ఉపయుక్తమౌతున్నందు కాయన హర్షం వెల్లడించారు.

భారత దక్షంచే నీల కంఠ శిఖరారోహణ

బదరీనాథ్‌కు పశ్చిమాన 5 మైళ్ల దూరంలోగల 21640 అడుగుల ఎత్తు శిఖరం

న్యూఢిల్లీ, జూన్ 18

హిమాలయా పర్వతశ్రేణి మధ్యభాగంలో బదరీనాథ్‌కు 5 మైళ్లు పశ్చిమంగా 21640 అడుగుల ఎత్తుగల నీలకంఠ శిఖరాన్ని జూన్ 13 న కెప్టెన్ ఎన్. కుమార్ నాయకత్వాన భారతీయ పర్వతారోహకుల జట్టు అధిరోహించింది.

జట్టులోని వారు శ్రీ ఓ. పి. శర్మ ఇద్దరు షెర్పాలతోపాటు 13 వ తేదీ సాయంత్రం 5 15 లకు ఆ శిఖరం పైకి చేరారు యు పి. లోని గఢ్వాల్ జిల్లాలోవున్న యీ నీలకంఠ శిఖరాన్ని ఎక్కడానికి మునుపు జరుపబడిన పన్నెండు ప్రయత్నాలు వ్యర్థమయ్యాయి.

కెప్టెన్ కుమార్ జట్టులోని ఇతర సభ్యులు వీరు: ఫ్లయిట్ లెఫ్టినెంట్ ఎ. కె. చౌదరి. ఫ్లయిట్ లెఫ్టినెంట్ ఎ. జె ఎస్. గ్రేవల్, కెప్టెన్ ముల్కరాజ్, లెఫ్టినెంట్ డా॥ ఆర్. సి. రే. ఓ పి శర్మ ఈ జట్టులో అందరికన్న పిన్నవాడు శ్రీ శర్మ. ఆయన డార్జిలింగ్‌లోనిహిమాలయా శిఖరారోహణ శిక్షణ సంస్థలో శిక్షణ పొందారు; సనావర్‌లోని లారెన్స్ పాఠశాలలో ఉపాధ్యాయుడు.

లాండ్ జట్టు, మరో స్విట్జర్లాండ్ జట్టు చివరకు ఇండియన్ ఏర్ ఫోర్స్ జట్టు కూడా ప్రయత్నించి శిఖరాన్ని అధిరోహించటంలో మునుపు విఫలమయ్యాయి.

జూన్ 20 న జయంతి:

'ఆంధ్రరత్న' సంస్మరణ

ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్యగారు ఆంధ్రులకు నిజముగా గోపాలకృష్ణుడే. వీరి యింటి పేరు దుగ్గిరాల వారు. వేలనాటి వైదీకి బ్రాహ్మలు, హారితసగోత్రులు. తల్లి సీతమ్మ, తండ్రి కోదండరామస్వామికి కలిగిన ఏకైక పుత్రులు, వీరు కృష్ణాజిల్లా. నందిగామ తాలూకా, పెనుమంచిప్రోలను గ్రామమందు విరోధి సంవత్సర జ్యేష్ఠ శుద్ధ చవితినాడు జన్మించిరి. వీరు జన్మించిన మూడవనాట తల్లిని, మూడవ ఏట తండ్రిని కోల్పోయిరి. అంత వీరు పిన తండ్రియైన శివరామయ్య మరియు ముత్తవల సంరక్షణ నందు పెరిగి పెద్దవారైరి. వీరి బాల్యమంతయు, కూచినపూడి అను గ్రామమందే గడచినది. చదువు నిమిత్తము గుంటూరు తరలివచ్చిరి. కాని వీరికి చదువుపై శ్రద్ధతక్కువ. ఆటపాటలు, అల్లరి. దేశాటనము. నాటకములన్న ఎక్కువ శ్రద్ధ చూపుచుండెడివారు.

గోపాలకృష్ణయ్యగారికి తొమ్మిదవయేట ఉపనయనము జరిగినది. మనోరంజన గలిగించునట్టి గాయిత్రీమంత్రం ఉపదేశం పలడినది. ప్రపంచమునందున్న మంత్రము లన్నిటికన్నను గాయిత్రీమంత్రము అగ్రస్థానము వహించునని పెద్దలు తెల్పుదురు. వీరు తానుపెద్దవాడై, భారత జాతీయతా సంస్కారణకు పూనుకొని, గాయిత్రీ మంత్రమహిమవల్ల ఎల్లరను బ్రాహ్మణుల చేతునని తెల్పిరి.

గోపాల కృష్ణయ్యగారికి. కూచినపూడి వాస్తవ్యులైన దుర్గాభవానమ్మ గారికి, 1903 సం॥ నందు వివాహము జరిగెను. వీరి జీవితచరిత్రయందు ముఖ్యముగా తెల్పవలసిన వారు వీరి ముత్తువ. వీరు గుంటూరు కళాశాలయందు ఎఫ్.ఎ కొద్దికాలము చదివిరి. కాని అంతలోనె యితర దేశములకు వెళ్ళి చదివిరావలయు ననెడి ఆశ హృదయమునం దంకురించెను. కాని చేతధనమేది. వీరి పూహకు రూపము కల్గించినది? వీరి మిత్రులైన నడింపల్లి నరసింహారావుగారు. గుండె ధైర్యముతక్కువైన వారికి, ధనలోపమున్న వీరు తోడై అర్ధరాత్రి ఎవరికి తెల్పకుండా గుంటూరునుండి పలాయనము చిత్తగించి బొంబాయి చేరి అటనుండి ఓడనెక్కి ఇంగ్లండు చేరిరి. గురుభక్తి, పితృవాసక్తి, సూక్ష్మగ్రాహి అయిన నరసింహారావుగారు కాలుగు సంవత్సరములలోనే ఎం.ఏ. మరియు బారిస్టరు పరీక్షలను పూర్తి చేయగలిగిరి. ఇతర వ్యాపకము లెక్కువైన వీరికి, ఐదు సంవత్సరములు ఎం ఏ. పూర్తి చేయుటకు పట్టెను. వీరు ఒక కృష్ణాష్టమినాడు పీతాంబరములు ధరియించి కృష్ణ లీలను, హరికథా రూపమున ప్రదర్శింప చేసిరి.

అంత వీరు స్వదేశమునకు తిరిగి వచ్చి మొదట ఉద్యోగ నిమిత్తమై తిరిగిరి. తత్ఫలితముగా రాజమహేంద్రవరమందలి ట్రయినింగ్ కళాశాలయందు అధ్యాపకులుగా నియమితులైరి. వీరి యందు గప్తమైయున్న స్వాతంత్ర్యపిపాస విద్యార్థులనుమిక్కుటముగా ఆకర్షించిన విషయము. వీరి విద్యావిధాన పద్ధతులు విద్యార్థులకు విన సొంపుగా నుండెడివి. కాని వీరు నిత్యము కళాశాలకు ఆలస్యముగా వెళ్ళుటవల్ల, ప్రిన్సిపాల్ ఒక పర్యాయము కాలేజి బయట తలుపులు మూయించిరి. వీరు అంత గోడ దూకి లోనికిపోయిరి. ప్రిన్సిపాల్ వీరినీ పిలిపించి ఎందులకు ఆలస్యమైనదని ప్రశ్నింప, ఇంట వంట ఆలస్యమయినది తెల్పిరి. "మీ ఆడువారుకు వంట త్వరగా చేయమని ఏలచెప్పవు?" అని ప్రిన్సిపాల్ రాస్ దొర ప్రశ్నింప కోపితుండై బొక్కా చేతులు పైకెలాగి యుద్ధమునకు సిద్ధమయిరి. అంత రాస్ దొర గదిలోనికి పోవ బయట పిల్లలు యిదిచూచి గొల్లున నవ్విరి. కళాశాలాధికారుల మనంబున విభేదములు అంకురించెను. దానిఫలితముగా వీరు 1919 సం॥ కళాశాలను వదిలిరి.

విద్యావేత్త, సతంత్రాభిమాని, జాతీయతాప్రియుడు. దేశ సేవ వీరి పరమలక్ష్యము. వీరికి రాజకీయములన్న విద్యాసేవ అనిన మిక్కుటమగు ఆసక్తి. వీరు తెల్పిన విద్యావిధానమునుగూర్చి బాలుని ఉపనయనకాలమందు అతని కుల గోత్రములు, కుల దైవము, వృత్తి, జాతకము బాలుని శిక్షాపరిమితిని గూర్చి వారి తల్లిదండ్రుల అభిప్రాయము సేకరించి, వాటి ననుసరించి బాలునికి ఒక దీక్షా రూపమును యియ్యవలయును. విద్యార్థుల అభిప్రాయమునుబట్టి గణ విభజన నియమవాడు. సత్, తమ, రజోగుణ స్వయముగా విద్యార్థులను, ఆయా గణములందు చేర్చెడివారు. గణ విభాగము ననుసరించి ఆహార వ్యవహారములుగూడా మారుచుండ వలయును. గణ విభజనకు ఆధారములు, బాలుని కులగోత్ర సాంప్రదాయము, జాతకము, అనుభవము. మొదటి రెండు బాలుని గుణ గణములను సూచించును. మూడవది వాటిని నిరూపించుకు. వీరి ఉద్దేశ్యము ననుసరించి, "ఈ జీవితమే యొక విశ్వవిద్యాలయము. దీనిలో భగవంతుడే అధ్యక్షుడు. ముక్తియే యిచ్చుట మనము పొందవలసిన "డిగ్రీ"అని తెల్పిరి. వీరు విద్యావివృద్ధికి 1920 సం॥నందు విద్యాగోష్ఠిని నెలకొల్పిరి. ఇందలి సభ్యులు, పండితులు, పోషకులు, సాధకులు. పేరాల పాలెము ఒనంగిన పందొమ్మిది ఎకరముల పొలమునందు గోష్ఠి సంఘము ఆరంభమాయెను. వీరు విద్యానిధానమునకు ఒనరించిన సేవ అద్వితీయము.

కృష్ణయ్యగారు మొదటినుండియు స్వాతంత్ర్యాభిమాని, శ్రీరామ భక్తులు. "రామదండు" అను శాంతి బలగమును, స్వారాజ్య సాధనకై స్థాపించిరి. ఈ బలగమునందలి ముఖ్య ఉద్దేశ్యములు, నిరంతరము భగవన్నామ స్మరణ చేయుట, ఇందలి సభ్యులు తమ సర్వస్వమును సమర్పింప సంసిద్ధులై యుందురు. వీరుతమ అవసానకాలమందు తమ యావత్తు భూమిని రామనగరునందలి కోదండ రామస్వామివారికి అర్పించునట్లు విల్లు వ్రాయదునని తెల్పిరి. ఒకవేళ మరణమనకు పూర్వము ఆకార్యము నెరవేరని ఎడల. దానిని నెరవేర్చవలసిన భారము ఆంధ్రజనులదని తెల్పిరి.

గోపాలకృష్ణయ్య గారు ఆంధ్రులకు చిరస్మరణీయులు. ఆంధ్ర ప్రజానీకము వీరిని, 1928 వ సం॥నందు కోల్పోయిరి.

— శ్రీ ఎన్. వి. ఎస్. శాస్త్రి

ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘము

కార్య నిర్వహణ సమితి సమావేశము

పటమట, జూన్ 18

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం యొక్క కార్యనిర్వహణ సమితి సమావేశము 10-3-61వ తేది సాయంత్రం 4 గంటలకు పటమట లంకలోని శ్రీ సర్వోత్తమ భవనమున జరిగినది.

సంఘోపాధ్యక్షులు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య గారధ్యక్షత వహించిరి. సంఘసభ్యులతోపాటు ప్రత్యేకాహ్వానముపై ఈ సమావేశమునకు కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ మాజేటి రామచంద్రరావు, కార్యదర్శి శ్రీ నాగులపల్లి సీతారామయ్య గుంటూరు జిల్లా శాఖ కార్యదర్శి శ్రీ వడ్డెంపూడి హనుమంతరావు ప్రభృతులు హాజరైరి.

ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని జిల్లాలలోను, హైదరాబాదు నగరములోను శాఖాసంఘములను 15-7-61వ తేదీలోగా నిర్మాణముచేసి ఎన్నికలు జరిపించుటకుగాను కార్యదర్శి కధికారమిచ్చుచు తీర్మానించినారు. 15-7-61 నాటికి అన్ని శాఖల ఎన్నికలు జరిపిన పిమ్మట లోకల్ లైబ్రరీ అధారిటీల ప్రతినిధుల నియామకం విషయమై యోచించి నిర్ణయించుటకు తీర్మానించడమైనది.

ఆం.ప్ర.గ్రం. సంఘ యావజ్జీవ సభ్యత్వమును లైబ్రరీ సర్టిఫికెట్ కోర్సును నిర్వహించుటకు అనుమతించవలసినదిగ ప్రభుత్వము వారిని కోరుచు, దీని నిర్వహణమునకు విరాళముల నిప్పించవలసినదిగ కేంద్రరాష్ట్ర ప్రభుత్వములను కోరుటకు తీర్మానించినారు.

సంఘ ఆధ్వర్యము క్రింద లైబ్రరీ సెమినార్ జరుపుట కంగీకరించుచు దీని విజయమునకు అన్నిరీతుల సహకరించవలసినదిగ ప్రభుత్వమునుకోరుచు తీర్మానించినారు,

గ్రంథాలయ చట్టముక్రింద యేర్పడిన నూతన నిబంధనల విషయమై సంఘ కార్యదర్శి గ్రంథాలయ డైరెక్టరుకు వ్రాసిన 23-5-1961వతేదీ లేఖలోని సంగతుల నామోదించుచు ఇందు విషయమై పూర్తి వివరములతో ప్రభుత్వము వారికి మెమోరాండమును సమర్పించుటకు కార్యదర్శిని కోరుచు తీర్మానించిరి.

— —

కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా

మానుకోట, జూన్ 18

మత్తోజు బ్రహ్మయ్య (వ॥ రామలింగయ్య, మానుకోట తాలూకా) అగు బూర్గుంపహాడు గ్రామస్తుడు కమ్యూనిస్టు పార్టీనుండి రాజీనామా చేసినట్లు మానుకోట తాలూకా కాంగ్రెసు కార్యదర్శి తెలుపుతున్నారు. శ్రీ బ్రహ్మయ్య కాంగ్రెసు కమిటీకి వ్రాసినలేఖలో యిలా ఉంది;

అందాజు 15 సం॥రముల నుండి పని చేయుచున్నాను కాని ప్రస్తుతము కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతములకు కార్యక్రమమునకు అసహ్యించుకుని యీరోజునుండి (6వ తేదీ) కమ్యూనిస్టుపార్టికి రాజీనామా ఇస్తున్నాను. వారికార్యక్రమములతో నాకు యేవిధమైన సంబంధం ఉండబోదు. ఈ రోజునుండి కాంగ్రెసులో చేరి పనిచేయుటకు నిశ్చయించుకొని మానుకోట తాలూకా కాంగ్రెసు అధ్యక్షులవద్ద కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వము కొరకు దరఖాస్తు కూడా యిచ్చుకున్నాను."

నిజామాబాద్ వార్తలు

ఘన్‌పూరు మహిళా శిక్షణ శిబిరము

(మావిలేఖరి)

నిజామాబాద్, జూన్ 18

నిజామాబాద్ పంచాయతీ సమితి అధ్వర్యమున ఘన్‌పూర్ గ్రామమందు మహిళా శిక్షణశిబిరము జరుపబడినది. ఈశిక్షణ శిబిరమును శ్రీమతి సుధారెడ్డి ప్రారంభించారు. జిల్లా పరిషత్తు సభ్యురాలైన శ్రీమతి శ్రీదేవి (శ్రీచెరు రామరెడ్డి సతీమణి) అధ్యక్షత వహించారు. పంచాయతి సభ్యురాలు శ్రీమతి సీతరామమ్మ (ధర్మపురం) పంచాయతిసమితి అధ్యక్షులైన శ్రీ నర్సింగరావు ఉపన్యసించారు. సమితి తరపున ప్రదర్శనం ఏర్పాటు చేశారు. సినిమా చూపబడినది. ఈ శిక్షణ శిబిరము జూన్ 10వరకు నడుపబడినది.

నిజామాబాదు జర్నలిస్టుల సమావేశము

నిజామాబాద్ జర్నలిస్టులు జూన్ 12న శ్రీరషీద్ అధ్యక్షతన సమావేశమైనారు. ఇందులో కొత్త సంవత్సరమునకు ఈదిగువ కార్యవర్గము ఎన్నుకోబడినది. అధ్యక్షులు: శ్రీ గుండాచారి, ఉపాధ్యక్షులు: శ్రీ జమాల్ రహెమాన్, కార్యదర్శి శ్రీయం.ఏ. రషీదు, ఉ॥ కార్యదర్శి శ్రీఇబ్రహీం అలిఖాన్, కోశాధికారిగా శ్రీ బి. యల్. గంగారాం, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు బి. గంగారెడ్డి, యన్.ఆర్ భగత్, అభిద్ అల్వాడి, నారాయణ రావు, సూర్యప్రకాష్ రావు, మాసుంరుమాని, పిరప నిజామాబాద్‌లో విద్యుత్తు పెయిలవుతూ ఎంతో అసౌకర్యం మేర్పడుతున్నందున ప్రభుత్వము పరిశీలించి తగుచర్య తీసుకొనవలయునని తీర్మానించారు. నిజామాబాద్ జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు తమ బాధ్యతలను సరిగా నిర్వహించటములేదనీ ప్రభుత్వము పరిశీలించి తగుచర్య తీసుకొనవలయునని మరో తీర్మానంకూడా చేసినట్లు తెలుస్తున్నది.

గోరక్షాసమితి మహాసభ

నిజామాబాదు గోశాల గాంధిగంజులో గోరక్షా సమితి అధ్వర్యములో మహాసభ జరుపబడినది. ఈ సభకు శ్రీ పల్లి శంకరరావు అధ్యక్షత వహించారు. గోరక్షణ చర్యను ప్రభుత్వము తొందరగ అమలు చేయవలయునని కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ మురళీదర్ అట్టలు తీర్మానం ప్రవేశపెట్టగా శ్రీ శాయిరెడ్డి మొదలగు బలపరిచారు.

— —

గురు భక్తి కృతి సమర్పణోత్సవము

అందోలు, జూన్ 18

ఈమాసం 9న సాయంత్రం 6-30 గంటలకు స్థానిక మాధ్యమిక పాఠశాలలో శ్రీ బసవ్వమానయ్య ఎం.ఎల్.ఏ. గారి అధ్యక్షతన శ్రీ ఎం. రంగకృష్ణ మాచార్యులు బి.ఓ.ఎల్. గారు రచించిన "గురుభక్తి" కృతి సమర్పణోత్సవము వైభవోపేతముగా జరిగినది. శ్రీమఠం సిద్ధివీరయ్యగారు కావ్యావిష్కరణము గావించి కావ్యకర్త నాశీర్వదించిరి. శ్రీ కె. ఆనందాచార్యులు బి.ఏ. కావ్యలక్షణముల వివరించుచు, గురుభక్తి వానికి లక్ష్యముగా కలదని ఇందలి కొన్ని పద్యముల చదివివినిపించి, ఇందు ఇష్టదేవతాస్తుతి లేదుకాబట్టి మలిముద్రణలో సవరించుకోవలెనని సూచించిరి. శ్రీ సంగమేశ్వర "సంగ్యం" గారు గూడ ఇందలి గుణాగుణముల వివరించుచు గురుభక్తికి సంబంధించిన కొన్నికథలను ఉదాహరించిరి.

గ్రంథకర్తగారు కవితా మార్గదర్శకులగు శ్రీచిదిరె లక్ష్మణశాస్త్రిగారిని చందనపుష్పాదులచే నలంకరించి ఖద్దరు శాలువకప్పి సత్కరించిరి. పిదప ఆదర్శ బోధకులు, శాసన మండలి సభ్యులు శ్రీ ఉరుపుటూరి రాఘవాచార్యులు బి. ఏ. బి.ఇ. డి గారికి అర్ధమాట పదహారేళ్లతోను చందన పుష్ప వస్త్రములతోడను నలంకరించి "గురుభక్తి" కావ్యకన్యకను అంకితముగా నొసంగిరి.

శ్రీరాఘవాచార్యులు యీ సందర్భమున మాట్లాడుచు కృతికర్త శిష్యకోటిలో ముఖ్యుడు. బాల్యమునుండియు ఆంధ్ర భాషయందభిరుచి కలవాడు. స్వయం కృషిచే పాండిత్యం సంపాదించుకొని చిన్న వయస్సుననే ఇట్టి కావ్యమును వెలువరించుట అతని ప్రతిభకు ప్రబలతార్కాణము. ఈతని యతిప్రాసలకూర్పు, పాద పూరణము పద్యశైలి భాషాశుద్ధిగా నున్నది. పాండిత్య మలవర్చుకొన్నంత మాత్రమున ఇట్టి వలవదయనియు, భగవద్దత్తమైన ప్రతిభయే కావలయునని నుడివిరి.

సులభ, సుందర, యలతి, యలతి పదములతో గంభీరమైన భావమును తెలుపుటయందలి ఈతని నేర్పు గణనీయము.

కవి ముందు మూడు గ్రంథావలోకనమ్ము బాగుగా నొనరించి ప్రతిభకు వ్యుత్పత్తిని జోడించి సత్కావ్యముల ప్రకటించగలడని శ్రీ రాఘవాచారి ఆశించారు.

తదనంతరము శ్రీ చిదిరె లక్ష్మణశాస్త్రిగారు కావ్యాదిని యిష్టదేవతాస్తుతి లేదనుమాటకు సంస్కృత కావ్యకర్తలగు కాళిదాసు భారవి, మొదలగు మహాకవుల కావ్యారంభము ఎట్లు నమస్సు ఆశీస్సు వస్తు నిర్దేశముగా నున్నదో అట్లే ఈతనికావ్యమునందలి తొలిపద్యము ఉన్నది. శ్రీకారముచేత కావ్యారంభమున వస్తు నిర్దేశ మంగళము గావింపబడినదని సమాధానము చెప్పిరి. నాయధామతి అచ్చటచ్చట ఇక్కావ్యమును సంస్కరించితిని. ముమ్మందీతడు రసవంతమును, సదుపదేశకరములునైన కావ్యములు రచింపగలరని కోరుచున్నాను.

శ్రీ సభాధ్యక్షులు సభకు అధ్యక్షత వహించుట కవకాశ మొసంగిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ యం. రంగ కృష్ణమాచార్యులను మిక్కిలి శ్లాఘించిరి.

శ్రీ ఎం. వెంకటాచార్యులుగారు కృతజ్ఞతాభి వందనము లర్పించిన తరువాత "జన గణమన ..." జాతీయ గీతాలాపనతో సభాసమాప్తము గావింపబడెను.

సర్వోదయం ప్రపంచానికి అందించే సందేశం

నైతిక విలువలద్వారా భౌతికమైన నిర్మాణమని శ్రీ శంకర్‌రావ్‌దేవ్ అభిభాషణ

కంది మల్లయ్యపల్లి, జూన్ 18

ప్రపంచములో సర్వమానవులకు కావలసిన భౌతికావసరాలు సమకూర్చుకోవలసే వస్తుందని, అయితే వాటిని సమకూర్చుకొనే మార్గమెలాంటిది అనే విషయంలో విభిన్న జాతుల, వివిధ పార్టీల మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడుతున్నాయని ఇవన్నీకూడ తమ సంపద పెంపొందించుకోడానికి, సమానత్వం సాధించడానికి భౌతిక విలువల్ని అనుసరించాయని ఒక్క సర్వోదయము మాత్రమే నైతిక విలువల ద్వారా భౌతిక నిర్మాణం సాధించే సందేశాన్ని నేటి ప్రపంచానికి అందిస్తోందని యీనెల 12 న ఇక్కడ జరిగిన ఖాదీ భూదాన గ్రామదాన కార్యకర్తల సెమినారులో ప్రసిద్ధ సర్వోదయ నాయకుడు అఖిల భారత మాజీ కాంగ్రెసు కార్యదర్శి అయిన శ్రీ శంకరరావ్ దేవ్ అభిభాషించారు.

ఖాదీఉద్యమాన్ని "నయా మోడ్" అనే నూతన పథకం క్రింద అమలు జరిపే విషయాన్ని ప్రబోధించే కార్యక్రమంలో ఈ యన భారత దేశమంతటా పర్యటిస్తున్నారు. ప్రస్తుతము కేరళ, తమిళనాడు కర్నాటక ప్రాంతాలు పర్యటించి వీరిప్పుడు ఆంధ్ర ప్రాంతానికి వచ్చారు. వీరితో కూడ ఖాదీ కమిషన్ జోనల్ డైరెక్టరు శ్రీ రాఘవన్‌గారు, ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండలి కన్వీనర్ శ్రీ ప్రభాకర్ జీ గారు, ఆంధ్ర ప్రదేశ్ నవనిర్మాణ సమితి సెక్రెటరి శ్రీ ఆర్.కె. రాంగార్లు ఇక్కడ పర్యటనా కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు. కడప జిల్లా నవనిర్మాణ సమితి సెక్రెటరీ శ్రీ వి. వీరబ్రహ్మంగారు జిల్లాలో యీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ ప్రభాకర్ జీ ఇక్కడ జరిగిన సెమినారుకు అధ్వర్యం వహించారు.

ప్రారంభంలో నయా మోడ్ కార్యక్రమాన్ని గురించి వివరిస్తూ శ్రీ శంకరరావ్ దేవ్‌గారు గ్రామదాన ఉద్యమాన్ని ఆచరణరూపంలో ఇదిమరింత ముందుకు తీసుకెళ్ళుతూన్న దన్నారు. గ్రామంలో ఏదో ఒక చరఖా ప్రవేశపెట్టడమే ఇకముందు ఖాదీ కార్యకర్తల ఉద్దేశము కాబోదనీ మొత్తం గ్రామ జీవన సర్వాంగ సమాన వికాసానికై ఆతను తన పథకం తీసుకొని గ్రామంలో ప్రవేశించాలని అప్పుడే ఆతను క్రాంతికర్త కాగలడని ఆయన అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: కార్యకర్త గ్రామస్థులను మొట్టమొదట అడుగవలసిన ప్రశ్న ఒకటున్నది. మీరంతా గ్రామాన్ని గురించి కలిసి ఆలోచించడానికి సిద్ధముగా ఉన్నారా? ఉన్నట్లయితే మేము అన్నివిధాల మీకు తోడ్పడగలము అందుకు సిద్ధంగా లేరా? మీ కొక నమస్కారము "సామూహిక దృష్టి సమతాభావము అనేవి లేకపోతే భూదాన మనినా, గ్రామదాన మనినా మరేమీ ప్రయోజనం లేదని, వ్యక్తిగతమైన అహంకారాలు స్వార్థపరమైన వింతలు అనేక రూపాల్లో తలలెత్తుతూనే ఉంటాయని. లెగలెంపులేని వివిధ సమస్యలుగా మన ఎదుట వస్తూనే ఉంటాయని శ్రీ దేవుగారు కొన్ని ఉదాహరణలు వివరించి చెప్పారు,

కలదిమల్లయ్య పల్లె శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి శిష్యకోటి భక్తి విశేషాలను గురించి ప్రస్తావిస్తూ గ్రామంలో వివిధ వృత్తులవారికి వృత్తి ఉనికిలేని దీనులకు దరిద్రులకు సేవచేయడమనేది సర్వత్రా వ్యాపించి ఉన్న బ్రహ్మమును సగుణ రూపంలో దర్శించడం కాగలదని ఎదురుగా ఉన్న బ్రహ్మను గుర్తించక కల్పనలో ఉన్న బ్రహ్మను ఉపాసించడము, మిథ్యావాదము కాగలదని చెబుతూ శ్రీ శంకర్ రావ్ దేవ్‌గారు "నయా మోడ్" కార్యక్రమాన్ని సగుణ బ్రహ్మోపాసనకు పోల్చి చెప్పారు.

నైతికత అంటే ఏమిటో వివరిస్తూ శ్రీ శంకరరావ్ దేవ్‌గారు ఇలా అన్నారు: ప్రపంచంలో సామ్యవాదం వంటి దేశాలు సామ్యవాద మార్గంలో ఎంతో సాధించాయి. ఇలాగే అమెరికా ఎంతో సంపదను ఆర్జించి పెట్టుకుంది. కాని వారి హృదయాలలో మాత్రం అతృప్తి, అశాంతి, వరులను చూచి భయపడటం మొదలయిన గుణాలు వారిని పీడిస్తూనే ఉన్నాయి. దీనికి కారణం మానవ హృదయాలను ఏకంపెని మార్గాలను అనుసరించకపోవడమేనని మనం తెలుసుకోవాలి. సంపన్నులు అందరు తమవలెనే సంపన్నులు కావాలని కోరవచ్చును. కాని ఇతరుల మేలుకోసం తమసంపద వదలుకోవలసివచ్చినప్పుడు తమ సుఖాన్ని వదలుకోవలసివచ్చినప్పుడు అందరు సిద్ధంగా ఉండరు. ఉదాహరణకు అమెరికాలో ప్రతివారికి ఒకకారుఉంటుంది. కాని ఒకరికారు చెడిపోతే ప్రక్కవారు తమకారుని ఇవ్వడానికిమాత్రం సుముఖంగా ఉండటంలేదు. ఆ చెడిపోయిన కారును వర్క్‌షాప్‌కు మాత్రం తీసుకెళ్ళే ఏర్పాట్లు బాగా ఉంటాయి. మొత్తానికి ఇలాంటి వ్యవస్థలో స్నేహ సౌహార్దాలు సుఖశాంతులు ఉండటానికి వీలులేదు.

పొరుగువానికోసము ప్రేమతోను, స్వేచ్ఛగాను తనసుఖాన్ని వదులుకొని అతనికష్టాన్ని పంచుకొనే పంచవస్తు నైతిక మూల్యముల పైనే ఏర్పడగలదు. మహాత్మా గాంధీగారిలోని ప్రత్యేకత యీనైతిక మూల్యములకు ప్రాముఖ్య మివ్వటమే. ప్రపంచంలోని సామ్యవాద దేశాల్లో సంపన్న దేశాలలోకూడ నైతికం లేని నిర్మాణము నినుపయోగంగా తెలిపోతూందని యీనాడు ప్రజాళికా వేత్తలందరూ ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నారు. భారతదేశంలో భూదాన ఉద్యమమని, గ్రామదాన ఉద్యమమని యీ నైతిక విలువల మీదినుంచే బయలుదేరాయి.

అనంతరం ఖాదీకమీషను. జోనల్ డైరెక్టరు శ్రీరాఘవన్‌గారు మాట్లాడుతూ "నయా మోడ్" విధానము కొత్తదికాదని అయితే దీన్ని ఏవిధంగా అమలు జరుపాలిఅనే విషయం తీవ్రముగా ఆలోచింపదగినదై ఉన్నదని, దానికోసమే మనమంతా ఇక్కడ సమావేశమయ్యా మన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

ఒకప్పుడు భారతీయ గ్రామాలు సకలవిధములైన సుఖసంపదలతో విలసిల్లుతూ ఉండేవి. పాశ్చాత్య దేశపు పారిశ్రామిక విప్లవం మన గ్రామీణ వృద్ధులమీద తీరని దెబ్బతీసింది. ఈదినం తిరిగి మనగ్రామాలు ఎలా బాగుపడగలవా?అనే ప్రశ్న ప్రభుత్వమేమి, ప్రజాసంస్థలేమి మన అందరి సమక్షంలోను ఉంటున్నది.

ప్రభుత్వముద్వారా అమలు జరుపబడుతూన్న సంచవర్ష ప్రణాళికను గుర్తించి ప్రస్తావిస్తూ శ్రీ రాఘవన్‌గారు ప్రణాళికా పరంపరలతో కోట్ల కొలది రూపాయలు క్రుమ్మరిస్తున్నారు. అయినా దేశంలో అనుకున్నంత మార్పును అందుకోలేక పోతున్నాము. అసలు విషయం గురించి ఎవరూ యోచింపక పోవడం చేతనే ఇలా జరుగుతోందన్నారు.

ఖాదీ చరిత్రను వివరిస్తూ 30 సంవత్సరాలుగా మనం ఖాదీ కార్యక్రమం నిర్వహిస్తూవస్తూన్నాము. కాని నేటికి వడకువారు నేతగాండ్రు. మిగతా వృత్తులవారు దీనహీనమైన జీవితమే జీవిస్తున్నారు. వారికి కూడు, గుడ్డ, విద్య, వైద్యం మొదలయిన విషయాలు అందుబాటులో లేకపోతున్నాయి. మొత్తం జీవితాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామములో అన్ని వృత్తులవారికి అన్నిటా సమాన అవకాశము కల్పించే సమిష్టి పథకాన్ని రూపొందించి సమగ్రగ్రామ ప్రణాళికను అమలు జరిపినప్పుడే మిగతా పరిశ్రమలతో పాటు ముఖ్యముగా ఖాదీ పరిశ్రమ అభివృద్ధి చెందియీవిధంగా ఖాదీ ఉద్యమం చిరస్థాయిని సంపాదించగలదని గ్రామదాన కార్యకర్తలకు ముఖ్యంగా ఖాదీ కార్యకర్తలకు ముమ్మందు చేయవలసిన కార్యక్రమాన్ని నిర్దేశిస్తూ శ్రీరాఘవన్‌గారు తమ సందేశాన్ని అందజేశారు.

అధ్యక్షపీఠం నుంచి తుది పలుకులు చెబుతూ శ్రీప్రభాకర్ జీ శ్రీశంకర్ రావ్ దేవ్ గారు చాలాకాలంనుంచి సర్వోదయ ఉద్యమంలో బహుముఖంగా కార్యక్రమాలాలను గురించి ఆలోచిస్తూ, వాటిని అమలు జరుపుతూ వస్తున్నారని అయితే రెండు నెళ్ళనుంచి వీటి ఆవేదన కేవలం నైతిక విలువలకు లేక అధ్యాత్మిక విలువలకు ప్రాముఖ్యమిస్తూ ప్రవహించడం ప్రారంభించిందని ఇప్పటి నయా మోడ్ పథకాన్ని బ్రహ్మ మాత్రంలాగా గ్రహించి ఇందులోని వ్యాపకాలన్ని ప్రజానికానికి ప్రబోధిస్తూ వస్తున్నారన్నారు.

భూదానము, గ్రామదానము, ఖాదీ మొదలయిన కార్యక్రమాలాపాలు "అహం"తో కూడుకున్న దేవతలవంటివని శ్రీ శంకరరావ్ దేవ్‌గారు "నయా మోడ్"అనే పూర్ణ బ్రహ్మలో వీటినన్నిటిని విలీనం చేస్తున్నారని యీ విధంగా అహం బ్రహ్మస్మి అనే మంత్రంవరకు వీరు మనల్ని తీసుకెళ్ళుతున్నారని, దీన్ని గమనించి కార్యకర్తలందు భూదాన కార్యకర్తలు కానివ్వండి, గ్రామదాన కార్యకర్తలు కానివ్వండి, సర్వోదయ కార్యకర్తలు కానివ్వండి ఏకమై కలిసివస్తేకాని అసలు గ్రామ "ఇకాయి" నెరవేరజాలదని శ్రీ ప్రభాకర్ జీ నయా మోజ్‌లో నిక్షిప్తమైయున్ని సమగ్రము గంభీరమైన భావాన్ని వ్యక్తపరచారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: గ్రామదానమనినా, భూదానమనినా గాంధి దండు అని పిలిచినా మద్యపాన నిషేధము పేరు పెట్టినా ఇవన్నీ జన శక్తికి ప్రాకార రూపాలేఅవుతాయి. ఈ జన శక్తినే మనము సత్యాగ్రహమని పిలువవచ్చును. ఇలాంటి సత్యాగ్రహమే నిర్మాణ కార్యక్రమానికి ప్రాతిపదిక అవుతుంది. అందుచేత దేశ నిర్మాణ దృష్టిలో కార్యకర్తలందరు తాము సర్వోదయ కార్యకర్తలమనే ఒకసూత్రబద్ధాత్ములై ముందుకు వచ్చినగాని నయా మోడి పథకము నెరవేరజాలదని శ్రీ ప్రభాకర్ జీ కార్యకర్తలకు తమ ఎదుట ఉన్న విశాల దృష్టిని గుర్తింపజేస్తూ సభా కార్యక్రమాన్ని ముగింపుచేశారు.

15వ తేదీ ఉదయం 10 వ్రేలులో జరిగిన తాలూకా పంచాయతీ అధ్యక్షులు కో ఆపరేటివ్ సొసైటి అధ్యక్షుల సమావేశములోను శ్రీ దేవ్ గారు ప్రసంగించారు. ఈ సమావేశానికి శ్రీరామిరెడ్డి ఎం. పి. గారు శ్రీ బి. రామారావు ఎం. ఎల్. ఏ గారు, సమితి ప్రెసిడెంటు శ్రీ పి. చెన్నారెడ్డిగారు, పోరుమామిళ్ళ సమితి ప్రెసిడెంటు శ్రీ బాలిరెడ్డిగారు జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ శ్రీ నాగిరెడ్డిసుబ్బారెడ్డిగారు ఆహ్వానింపబడ్డారు. శ్రీ బి. రామారెడ్డి ఎం. ఎల్. ఏ. గారు యీ సమావేశానికి అధ్వర్యం వహించారు.

పంచాయతీ ప్రతినిధుల బాధ్యతలను గురించి చెబుతూ శ్రీ శంకర్ రావ్ దేవ్ గారు ప్రజాస్వామ్యము విజయవంతము కావాలంటే గ్రామములో అట్టడుగున ఉన్న వారిని గురించి ఆలోచించడానికి సిద్ధపడే పంచాయతీ సభ్యప్రతినిధులు ముందుకు రావాలన్నారు.

నేడు ప్రభుత్వము ద్వారా అమలు చేయబడుతూన్న ప్రణాళికలన్నీ సంపన్నులను మరింత సంపన్నులనుగా చేయడమే అయి ఉన్నదని అధిక సంఖ్యలో ఉన్న పేదవారిని ఉపేక్షించే సందర్భములో ఇక స్వాతంత్ర్యము, ప్రజాస్వామ్యము, సత్యము, సౌభ్రాత్రము మొదలయిన శబ్దాలకు అర్థమేలేదని అందుచేత పంచాయతీ ప్రతినిధులు అధికారాన్ని పంచుకోవడమే తమ ఆశయముగా భావించక, అట్టడుగున ఉన్నవారిని గురించి ఆలోచించే బాధ్యత, వారికి ప్రభుత్వము సహకరించే సందర్భములో తాము హామీ ఉండవలసిన బాధ్యత గుర్తించి వర్తించాలని అప్పుడు ప్రజాస్వామ్యాన్ని విజయవంతము చేసి ప్రపంచానికి చూపించగలమని శ్రీ శంకర్ రావ్ దేవ్ గారు ప్రబోధించారు.

బద్వేలు సమితి ప్రెసిడెంటు శ్రీ పి. చెన్నారెడ్డి పోరుమామిళ్ళ సమితి ప్రెసిడెంటు శ్రీ బాలిరెడ్డిగారు. జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ శ్రీ నాగిరెడ్డిసుబ్బారెడ్డిగారు పంచాయతీ పరిపాలన ఆచరణలో ఉన్న సాధక బాధకా

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది: 17-6-1961

దిగువ విషయముల చర్చించుటకుగాను హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణసమావేశము 26-6-1961 సోమవారం సా॥ 4-00 గం॥ దారుష్షఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో జరుపబడును.

1. 1961 మార్చి 27, ఏప్రిల్ 24,25 తేదీల సభాచర్యల ధ్రువీకరించుట.
2. ప్రశ్నలు.

వివరములకు 22-12-60 తేది ఎజెండా నెం 10 చూడండి.

3. కార్పొరేషన్‌లో 8 సంవత్సరములకంటె ఎక్కువ సర్వీసు పూర్తిచేసినట్టి డొమినియన్ కేడర్ ఆఫీసర్ల మార్చుటకు ప్రభుత్వమును కోరుటకుగాను శ్రీ జగ్‌జీవన్‌ప్రసాద్ జైస్వాల్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
4. స్టాండింగ్ కమిటీ తీర్మానము: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ సిరాజుల్ హస్సన్ ఎక్స్-మెహిదర్- మార్కెట్ మరియు కసాయి దుకాణముల తిరిగి యేర్పాట్లుగురించి.

18-8-61 తేది ఎజెండా నెం.20 చూడండి.

5. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ శాఖను పునర్వ్యవస్థీకరించుట.
6. స్టాండింగ్ కమిటీ తీర్మానము: రికాబ్‌గంజ్‌లో ఇంటి నిర్మాణము గురించి శ్రీమతి ధనిబాయ్ దరఖాస్తు
7. స్టాండింగ్ కమిటీ తీర్మానం: కార్పొరేషన్, స్టాండింగ్ కమిటీ, ప్రత్యేక కమిటీలకు వివిధ శాఖలలో ఎజెండాల సప్లయి.
8. స్టాండింగ్‌కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్టాబ్లిష్‌మెంట్- శ్రీ. వెంకటేశ్వరరావు- మున్సిపల్ కార్పొరేషన్ 8 వ గ్రేడ్ గుమస్తాను తిరిగి తీసికొని- వేతనపు బకాయిలు మరియు సరైన గ్రేడ్- ఇంక్రిమెంట్లు యిచ్చి చట్టబద్ధమైన సలహానిచ్చుట.
9. స్టాండింగ్ కమిటీ తీర్మానము: 1960 నవంబర్ రెండవసారి మశూచి నివారణ పూర్తి టీకాల కార్యక్రమం టీకాల సూపరింటెండెంట్ మరియు సీనియర్ వాక్సినేటర్, సికింద్రాబాద్ డివిజన్‌కు వోనరరియం యిచ్చుట.
10. స్టాండింగ్ కమిటీ తీర్మానం: మహబూబ్ మెహందీలో స్థలము మంజూరికి శ్రీమతి సయీద్ కమరున్సా దరఖాస్తు.
11. స్టాండింగ్ కమిటీ తీర్మానము: హైకోర్టు ఎదుటగల మున్సిపల్ స్థలము మంజూరికి శ్రీ దిగంబర్ సింగ్ దరఖాస్తు.
12. స్టాండింగ్ కమిటీ తీర్మానం: ఆక్ట్రాయ్ కమిటీచే. పూనా, బెంగుళూరు కార్పొరేషన్‌లకు అధ్యయన పర్యటన.
13. స్టాండింగ్ కమిటీ తీర్మానం: డీసెల్ రోడ్ రోలర్ కొనుట.
14. స్టాండింగ్ కమిటీ తీర్మానం:- మోజంజాహి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ఫోన్‌మీద టెలిఫోన్ ఛార్జీలు.
15. స్టాండింగ్ కమిటీ తీర్మానం: చింతలబస్తీ లోని స్థలము మంజూరికి శ్రీమతి చెన్నమ్మ దరఖాస్తు.
16. స్టాండింగ్ కమిటీ తీర్మానం: రు. 40.00 లక్షల నుండి గౌలిపుర కసాయి దుకాణపు నిర్మాణమునకు 1950 ఫసలీలో పొందిన స్థలము నష్టపరిహారము చెల్లించుట.
17. స్టాండింగ్ కమిటీ తీర్మానం: 1960-61 సంవత్సరమునకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వివిధ శాఖలలోని పనివారలకు బోనస్సులు చెల్లించుట.
18. స్టాండింగ్ కమిటీ తీర్మానం: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లు ఎస్టాబ్లిష్‌మెంట్- దిక్కులేనివారి శవముల పారవేయు కూటకూలీలు- కొన్ని వివరములు అందించుట.
19. స్టాండింగ్ కమిటీ తీర్మానం: కాగితముమీద ఆక్ట్రాయ్ వాపసు.
20. స్టాండింగ్ కమిటీ తీర్మానం గడ్డిఅన్నారం లోని స్థలము మంజూరికి శ్రీ విజ్ఞానోదయ గ్రంథాలయాధ్యక్షుని విటిషన్.
21. స్టాండింగ్ కమిటీ తీర్మానం: పన్నురేటు పెంచుటకు చట్టము హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 261 (ఎ) (బి) సెక్షన్ ప్రకారం అసిమార్పుపై డ్యూటీ వసూలు.
22. పెద్దు కమిటీ తీర్మానం: శ్మశానం వాటికకు కొద్దిగా సమీపమున చిక్కలగూడ వద్దగల ముస్లిం శ్మశాన ప్రదేశము- ప్రస్తుతము సమీప మనగల యిండ్లు తీసివేయుట.
23. పెద్దు కమిటీ తీర్మానం: ముషీరాబాద్, భూలోక్‌పూర్ వద్దవున్న శ్మశాన ప్రదేశము గుర్తువరచుట.
24. గో ఆర్డినేషన్ కమిటీ తీర్మానము: గో ఆర్డినేషన్ కమిటీలో స్టాండింగ్ కమిటీ చైర్మన్ మరియు అడ్మినిస్ట్రేషన్ కమిటీని కలిపి వేయుట.
25. లా మరియు లేబర్ కమిటీ తీర్మానం: పారిశ్రామిక సంస్థలో కార్మిక శిక్షణ కోడ్ (ప్రజలు, ప్రయివేటు శాఖలలో).
26. ఆక్ట్రాయ్ కమిటీ తీర్మానం: 1-4-60 నుండి 31-3-61 మరియు 31-5-61 వరకు ఆక్ట్రాయ్ డ్యూటీ వసూళ్ళచూపు జాబితాలు.
27. హైద్రాబాద్ కుష్ఠు గృహములోని రోగులకు పునరావాస ఏర్పాటు కార్పొరేషన్ తరపున ముగ్గురు సభ్యుల నామినేషన్ కోరుట గురించి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కమిషనర్ నోటు:-
28. 1960 ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీల చట్టము మరియు 1961 ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీల నిబంధనల ప్రకారము గ్రంథాలయములు, స్థానిక గ్రంథాలయాధికారులు తిరిగి ఏర్పాటు చేయుటకు హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటు:-
29. కార్పొరేషన్ వివిధ కమిటీల సమావేశములు, వాటికి తనిఖీలు, సూచనల ఇచ్చుటకు జి ఒ ఎమ్ ఎస్. నెం. 562 తేది. 11-4-1961 గురించి హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జవాబు
30. టాంక్‌బండ్ క్రిందవున్న ఖాళీస్థలమును ధోబీలకు యిచ్చుట గురించి శ్రీ ఎ. పర్వేజ్ కౌన్సిలర్ ప్రతిపాదన.
31. హజ్‌రత్ అమ్జద్ మరణమునకు శ్రీ నజీరొద్దిన్ అహ్మద్ సంతాప తీర్మానం.
32. ఆగాపుర చార్‌కందిల్‌నుండి దర్యాయూసఫ్ చౌరాకు అమ్జద్ రోడ్ పేరు పెట్టుటకు శ్రీ సయ్యద్ సిరాజుద్దీన్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
33. హజ్‌రత్ అమ్జద్ మరణమునకు శ్రీ సయ్యద్ అహమద్ సంతాప తీర్మానం.
34. హజ్‌రత్ అమ్జద్ మరణమునకు శ్రీ మీర్జా జామైల్ అహ్మద్ బేగ్ సంతాప తీర్మానం.
35. ఆజంపురాలో అంజద్‌హాల్ నిర్మాణమునకు శ్రీ మీర్జా జామైల్ అహ్మద్ బేగ్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
36. ఫీల్‌ఖానా రోడ్డుమీద పెద్ద వాహనముల నిషేధము గురించి శ్రీ మొయ్య హనుమంతరావు మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
37. అన్ని ప్రజా గ్రంథ మండలులకు "కౌన్సిలర్స్ ఆఫ్ హైద్రాబాద్" పుస్తకముల పంపించుట గురించి శ్రీ సయ్యద్ సంతాద్దిన్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
38. యాకత్‌పురా బయటివైపు మార్కెట్ నిర్మాణము గురించి శ్రీ మహ్మద్ అహ్మద్ ప్రతిపాదన
39. హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరములనుండి జంతువుల శాలేయముల ఎగుమతి నిలిపివేయుటకు శ్రీ మహమ్మద్ అహమద్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
40. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌కు మున్సిపల్ బంగ్లా యేర్పాటుకు శ్రీ జి గండయ్య యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
41. ఆజాద్ పార్కు వద్ద నీళ్ళ కుండీలోపడి మరణించిన శకుంతల బాలిక తల్లిదండ్రులకు నిధి మంజూరికి శ్రీ భాజాఅలీ, మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
42. పురాతన నగర ప్రాంతములో మంచి సౌకర్యముల యేర్పాట్లకు ప్రభుత్వమునుండి సహాయము పొందుటకు శ్రీ మహమ్మద్ అహమద్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
43. సెక్రెటేరియట్ భవనమును బేగంపేటకు బదులు తగిన ప్రదేశములో నిర్మించుటకు శ్రీ సయ్యద్ అహమద్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
44. పురాతన నగర ప్రాంతములలో నిర్మాణపు పనులకు 1962-63 నుండి ప్రతి సంవత్సరం రు. 50000/- యేర్పాటుకు శ్రీ మహమ్మద్ అహమద్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
45. రోడ్లు, డ్రెయిన్ల నిర్వహణకు బడ్జెట్ మొత్తంలో 50% ఉపయోగమునకు కమిషనర్‌కు అధికారమిచ్చుటకు శ్రీ దేవేంద్రపురిగోస్వామి కౌన్సిలర్ ప్రతిపాదన.
46. హైద్రాబాద్, సికింద్రాబాద్ డివిజనులలో నియోజకవర్గము ప్రకారము మొత్తము పనుల అప్పగించుటకు శ్రీ జగ్‌జీవన్ ప్రసాద్ జైస్వాల్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.
47. ఇకముందు మేయర్ క్యాంపుల నిలిపివేయుటకు శ్రీ కె. లక్ష్మీనారాయణ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.

కార్యదర్శి,
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది: 17-6-61.

41 మంది కౌన్సిలర్లచే సంతకముచేసి వ్రాతమూలకముగా కోరబడినందున హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క ప్రత్యేక సమావేశము 27-6-1961 మంగళవారం సా॥ 4-00 గం॥ దారుష్షఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో జరుపబడి దిగువ విషయముల చర్చించబడును:

1. రోడ్లు, డ్రెయిన్ల నిర్వహణకు యేర్పాటుచేయబడిన బడ్జెట్ మొత్తములో 50% ఉపయోగమునకు కమిషనర్‌కు అధికారమిచ్చుట శ్రీ దేవేంద్రపురి గోస్వామి మున్సిపల్ కౌన్సిలర్ నుండి ప్రతిపాదన.
2. హైద్రాబాద్, సికింద్రాబాద్ డివిజన్‌లో నియోజకవర్గపు పనిని అప్పగించుట గురించి శ్రీ జగజీవన్ ప్రసాద్ జైస్వాల్ మున్సిపల్ కౌన్సిలర్ నుండి ప్రతిపాదన.
3. ఇక ముందు మేయర్స్ క్యాంపుల నిలిపివేయుటకు శ్రీ కె. లక్ష్మీనారాయణ మున్సిపల్ కౌన్సిలర్ ప్రతిపాదన.

గౌరవనీయ మేయర్ ఉత్తరువు ప్రకారం.

కార్యదర్శి,
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

మంగళవారం జూన్ 20

405.4 మీ (74) కిలోసై

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 విజయవాడవలె. 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 జపీద్ లతీఫీ: సితార్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 జపీద్ లతీఫీ: సితార్, 1-15 ఇసులోచనాదేవి: గీత్, భజన్, 1-30 వార్తాగోష్ఠి: నిలయ విద్యాంసులు, 1-50 తె-వా, 2-00 యుగళ గానం, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని (విజయవాడ నుండి రిలే), 6-30 నగరవాణి. 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 స్వాస్థ్యశాలివారణ ప్రసంగం నంబూరి శ్రీ నివాసరావు, 7-40 విరామసంగీతం, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-50 వర్తమానము (ఉర్దూ), 8-00 శ్రోతలు కోరిన పాటలు, 8-30 జపీద్ లతీఫీ: సితార్, 8-45 బాపూరావు: ఖయాల్, 9-00 అం-వా 9-15 ఉ-వా, 9-30 జపీద్ లతీఫీ: సితార్, 9-45 ఇసులోచనాదేవి: గీత్ భజన్, 10-00 బాపూరావు: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 కె. సీతారామయ్య, 2-30 వాతావరణసూచన, వర్తమానసమాప్తి.

30.12 మీ (499) కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-30 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 వేణువు: నిలయ విద్వాంసుడు, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 కె. సీతారామయ్య, 9-30 సతీ సక్కుబాయి చరిత్రం హరికథ వేలూరి నరసింహాచార్య భాగవతర్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని: అంతారామయం రచన: వింజమూరి శివరాము రావు, 7-00 తె-వా, 7-15 వెలిది సుబ్బారావు: వేణువు, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 1-00 పేరంటం, 1-30 గీతమంజరి, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 బొమ్మరిల్లు పాటలు, 8-00 వెలిది సుబ్బారావు: వేణువు, 8-30 కల్పలత-శ్రోతలుకోరినపాటలు, 9-00 అం-వా, 9-15 పునశ్చరణ సంగీత శిక్షణలో చెప్పిన కీర్తనలు, 9-30 హరికథ (హైద్రాబాద్ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

క్రీడారంగం

హాకీ

న్యూజిలెండ్‌లో పర్యటిస్తున్న భారత హాకీ జట్టు మొదటి టెస్టు పోటీలో న్యూజిలెండ్ జట్టును 2-0 గోలులతో ఓడించింది. మొదటి అర్ధ భాగములో భారతజట్టు గోలులుచేసే అవకాశాలను, న్యూజిలెండ్ జట్టు ప్రతిఘటించడము జరిగింది. విరామానంతరము భారతజట్టు రెండు గోలులు చేయగలిగింది. ఆటప్రారంభమయిన 15 నిమిషాలకే భారతజట్టులోని శ్రీ. ప్రిథ్‌పాల్ సింగ్ గోలు చేశారు. ఆతరువాత అయిదు నిమిషాలకే శ్రీ ఉధామ్ సింగ్ మరియొకగోలు చేయడము జరిగింది. భారతజట్టు న్యూజిలెండ్‌లో పర్యటిస్తూ అనేక పోటీలలో పాల్గొని విజయాలనే సాధిస్తూ వస్తున్నది

భోపాల్ లో జరిగిన అఖిలభారత బిరైదుల్లా బంగారుకప్ హాకీ అంతిమ పోటీలో మధ్యప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డుజట్టు, సెంట్రల్ రైల్వేజట్టును 1-0 గోలులతో ఓడించింది యీపోటీలలో హైద్రాబాదు ఎలెవెన్ జట్టు కూడా పాల్గొన్నది మొదటి పోటీలోనే మహారాష్ట్ర జట్టుతో 1-2 గోలులతో ఓడిపోవడము సంభవించింది.

ఫుట్-బాల్

బెంగుళూరులో జరుగుచున్న పెంటాంగ్యులర్ ఫుట్-బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు సిలన్ జట్టును 2-1 గోలులతో ఓడించింది. మొదటిగోలు సిలన్ చేసింది. ఆతరువాత ఆంధ్రా ఆటగాండ్రు విజృంభించి ఆడి రెండు గోలులు చేయగలిగారు అందుమొదటి గోలును శ్రీఘోష్ చేయగా, రెండవ గోలు ఒలింపియన్ శ్రీ జుల్కీకర్ చేశారు ఆతరువాత మైసూరుతో పోటీచేయగా ఆట "డ్రా"గా ముగిసింది.

హైదరాబాదు ఫతేమైదానములో జరుగుచున్న ప్రథమ తరగతి ఫుట్-బాల్ లీగ్ పోటీలలో రైల్వే రిక్రియేషన్ క్లబ్ జట్టు, వెహికల్ సర్-డిపో జట్టును 2-1 గోలులతో ఓడించింది. గ్రాస్ హోపర్స్ జట్టు ఆంధ్రలో పేరుగాంచిన హెడ్‌క్వార్టర్స్ పోలీస్ జట్టును 4-2 గోలులతో ఓడించి ప్రేక్షకులను ఆశ్చర్యచకితులను గావించారు సిటీ కాలేజి పాతవిద్యార్థి సంఘంజట్టు, హైదరాబాదు హీరోస్‌ను 4-1 గోలులతో సువాయనముగా ఓడించింది.

శ్రీశివకుమార్ లాల్ ఫుట్-బాల్ అంతిమ పోటీ ఆంధ్రప్రదేశ్ పోలీసు, ఇ. యమ్ ఇ. జట్లమధ్య నిన్న జరుగవలసింది అనివార్యకారణాలవల్ల యీపోటీ వాయిదా వేయవలసి వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ఫుట్-బాల్ సంఘ కార్యదర్శి శ్రీ యస్. ఏ. రహీం, హైదరాబాదు రోవర్స్ జట్టులోని శ్రీ అబ్దుల్ ఖాదర్, సిటీకాలేజి పాతవిద్యార్థి సంఘానికి చెందిన శ్రీ మహమ్మద్ అలీ, ఆంధ్ర స్పోర్ట్సు క్లబ్‌కు చెందిన శ్రీ జేమ్స్‌లను ఆరు, మూడు, మూడు మాసములు సస్పెండ్ చేసినట్లుగా తెలియ చేశారు మొదటివారి ప్రవర్తన బాగాలేనందున సస్పెండు చేయడము జరిగింది.

చెస్

గుంటూరులో జరిగిన పూర్వాంధ్ర రాష్ట్ర చెస్ పోటీలలో శ్రీ డి. విరంగారావు 9 1/2పాయింట్లు సాధించి ఛాంపియన్‌షిప్‌ను సాధించారు. వీరు చేసిన పోటీలన్నిటిలోనూ ఓటమి అనేది జరుగలేదు నిరుటి సంవత్సరము ఛాంపియన్ అయిన శ్రీ జి. కుటుంబరావుకు రెండవస్థానము లభించింది. ఆతరువాత మూడవస్థానము శ్రీ యస్. సుందర రామూర్తి. నాల్గవ స్థానము శ్రీ వి. జి. కె మూర్తిగారలకు లభించినవి. విద్యార్థులకు జరిగిన పోటీలలో విశాఖపట్నంకు చెందిన శ్రీ సి. వి. యస్. బంగారురాజు విజయం సాధించారు. రెండవస్థానము శ్రీ జి. సాంబమూర్తికి లభించగా మూడవ స్థానము టి. రామబ్రహ్మంకు లభించింది.

ఎథ్లెట్స్

ప్రపంచ చరిత్రలో పేరు సంపాదించిన భారతీయుడు శ్రీ మిల్కాసింగ్ పారిస్‌వద్ద మరియు పారిస్ నగరములో జరిగిన 400 మీటర్ల పరుగు పందెములలో ప్రథమస్థానము ఆక్రమించారు.

భారత ఎథ్లెటిక్ జట్టు ఒకటి యీ నెల పశ్చిమ జర్మనీ పర్యటించుటకు గాను బయలుదేరనున్నది. వీరు అక్కడ జరుగు పోటీలలో పాల్గొనుచూ, శిక్షణకూడా పొందుతారు యీ జట్టులో శ్రీయుతులు బల్వంత్ సింగ్, అజిత్ సింగ్, గుర్‌బచన్ సింగ్, డి. ఇరాని, డి.సి బోసి, అమృత్ పాల్, తిలోక్ సింగ్ మరియు మిల్కా సింగ్ కలరు. శ్రీయుతులు దల్జిత్ సింగ్ మరియు బాల్కార్ సింగ్‌లను కూడా పైజట్టులో చేర్చగలరని తెలిస్తున్నారు. యీజట్టుకు శ్రీ పి. జె ఫ్రాన్సిస్ (మద్రాసు) మేనేజరుగా వ్యవహరిస్తారు.

[ఏకా]

రెండవ వారము
నేటి నుండి,
22-6-61 గురు వరకు
సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాటినీలు
ఏ. వి. ఎమ్. వారి
సంఘం
తా: అంజలి, వైజయంతిమాల, ఎన్. టి. రామారావు.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

12 వ సంయుక్త వారము
శ్రీకాంత్ ప్రొడక్షన్స్
సతీసులోచన
(ఇంద్రజిత్)
అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి. చలం.
సాగర్ అలంకార్
హైద్రాబాద్. 2 ఆటలు: 6-0, 9-30.
సికింద్రాబాద్. 2 ఆటలు: 6-15, 9-30.
మరియు రామా- వరంగల్.
—విజయ విడుదల.

కెన్యాలో తీవ్రమైన కాటకం

నైరోబి, జూన్ 18

వర్షాలు కురవక కెన్యాలో తీవ్రమైన కాటక పరిస్థితులు ఏర్పడినవి దీనికి తోడుగా మిడుతల దండ్లవల్ల పంటలు పచ్చనిచేలు పూర్తిగా నాశనమైనవి. ఇప్పటివరకు 180 వేల పశువులు కాటకానికి గురై చనిపోయినవి. మరో 5 లక్షల పశువులు ఈసంవత్సరాంతమువరకు చనిపోగలవని కెన్యా మాజీ వ్యవసాయమంత్రి బ్రూస్ మెకంజి తెలిపాడు.

గోవాలో ప్రఖ్యాత సాంఘిక సేవకుని అరెస్టు

బొంబాయి, జూన్ 18

గోవా ప్రఖ్యాత సాంఘిక సేవకుడు శ్రీ పురుషోత్తం కొకోడ్కర్ జూన్ 14 న గోవాలో పోర్చుగీసు పోలీసులచే అరెస్టు చేయబడినాడని నిన్న ఇచటి కందిన సమాచారం వల్ల తెలిసింది.

ఇంతకు ముందు రెండు పర్యాయాలు అరెస్టు చేయబడిన శ్రీ కొకోడ్కర్ 1945 లో 11 సంవత్సరాల శిక్ష విధింపబడి పోర్చుగల్ కంపబడినాడు. తెలుసుండి విముక్తిపొంది ఆయన 1955 లో భారతదేశానికి తిరిగివచ్చియుండెను.

రాయపూర్ బ్లాకు ప్రజల ఉదార విరాళం

భోపాల్, జూన్ 18

రాయపూర్ బ్లాకు (ధార్సివా) గ్రామాల ప్రజలు 1960-61 లో వివిధాభివృద్ధి పనులకై ద్రవ్య, వస్తు రూపంలో దాదాపు 99 వేలు విరాళ మిచ్చినట్లు గత సాయంత్రం యిచట సమాచార, పౌరసంబంధశాఖచే విడుదల చేయబడిన పత్రికా ప్రకటనలో యుంది.

ప్రెసిడెంట్ బ్రెజ్‌నెవ్-శ్రీ అయ్యంగార్ భేటీ

మాస్కో, జూన్ 18

భారత లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ రష్యాను పర్యటిస్తూ నిన్న క్రెంలిన్‌లో ప్రెసిడెంట్ బ్రెజ్‌నెవ్‌తో కలిశారని సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది. వీరిద్దరూ స్నేహపూర్వక సంభాషణలు జరుపుకున్నట్లు కూడ ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

ఆంధ్రా పబ్లిక్ కాన్ఫరెన్స్

విజయవాడ, జూన్ 18

జూన్ 23 వ తేది శుక్రవారం ఉదయము 8 గంటలకు ఆంధ్రా ఫిల్ము ఛేంబర్ గాంధీనగర్, విజయవాడలో ఆంధ్రాపబ్లిక్ కాన్ఫరెన్స్ జరుగునని కన్వీనర్ కొన్నివిడి సూర్యప్రకాశరావు తెలియజేయుచున్నారు.

అన్ని ప్రాంతములనుంచి సాంకేతిక న్యాయశాస్త్ర నిపుణులు, పలువురు వర్తకులు, ఎం.పి., ఎం.ఎల్.ఏ. లు సమావేశములో పాల్గొనుచున్నారని ఆయన తెలియజేశారు.

"...బిన్నీ కాన్సల్ పాంటుగుడ్డ అన్నమాట...అద్భుతంగా ఉంటుందిలే. అందచందాలలో, లావణ్యంలో దీన్ని మించింది లేదంటే నమ్ము...ఒకటే మాట; బట్టలు బాగుండాలీ అంటే, ఇంతకన్న మంచిది లేదనుకో...బిన్నీలో తమాషాదే అది. సొగసుకు సొగసూ ఉంటుంది; మన్నికకి మన్నికా వుంటుంది. ఇంత తక్కువ ధరపెట్టి ఇవి రెండూ ఎలా సాధిస్తారు చెప్మా అనిపిస్తుంది. పెట్టిన డబ్బుకి ఎంత విలువైన సరుకు దొరికింది అనిపిస్తోంది."
*కాన్సల్ – తెల్ల శాటిన్ డ్రిల్లు
మీకు కావలసిన బిన్నీగుడ్డలన్నీ అనుమతిపొంది ఈ బోర్డును ప్రదర్శించే బిన్నీ వ్యాపారస్తుల వద్ద కంట్రోలు రేటుకు కొనవచ్చు.
*కాన్ఫొర్టైజ్ – క్లూమెట్ ఫీబాడీ & కంపెనీ. ఇన్‌కార్పొరేటెడ్. (యు.ఎస్.ఎ.) వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు.
WE STOCK
QUALITY FABRICS
THE BUCKINGHAM & CARNATIC CO. LTD. MADRAS.
THE BANGALORE WOOLLEN, COTTON & SILK MILLS CO. LTD. BANGALORE
Subsidiaries of
BINNY & CO. (MADRAS) LTD.
బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖ
JWT-BC-C-1309

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, చిట్ టెండరు నోటీసు

(రెండవ పర్యాయము)

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడు చున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రం 3-00 గంటల వరకు హైద్రాబాదు ప్రధాన కార్యస్థానముగా గల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించ బడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్లు అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించ బడుదురు.

వ. నెం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	టెండరు పత్రముల ధర అమ్ముకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్ముకపు తేది
1.	నిజామాబాద్ జిల్లాలో (డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ సమీపమున) రామడుగు ప్రాజెక్టు హెడ్ వర్క్స్ F. O. F. మత్తడి చెయిన్ 4-00 నుండి 14-00 వరకు నిర్మాణము.	K2	రూ. 65.00/-	రూ. 17-34	3-7-61	19-6-61 నుండి 30-6-61
2.	నిజామాబాద్ జిల్లాలో (డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ సమీపమున) రామడుగు ప్రాజెక్టు హెడ్ వర్క్స్ మట్టికట్ట చెయిన్ 88-60 వద్ద ఒక తూము నిర్మాణము.	K2	రూ. 99.30/-	రూ. 19-88	3-7-61	19-6-61 నుండి 30-6-61
3.	నిజామాబాదు జిల్లాలో (డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ సమీపమున) రామడుగు ప్రాజెక్టు హెడ్ వర్క్స్ చెయిన్ 43-60 నుండి 44-78 వరకు రాతికట్టడము (Masonry-Regulator) నిర్మాణము.	K2	రూ. 16,800/-	రూ. 29-58	3-7-61	19-6-61 నుండి 30-6-61
4.	నిజామాబాద్ జిల్లాలో (డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ సమీపమున) రామడుగు ప్రాజెక్టు మట్టికట్ట చెయిన్ 44-78 నుండి 60-00 వరకు మరియు చెయిన్ 54-50 వద్ద ఒక తూము నిర్మాణము.	K2	రూ. 13,705/-	రూ. 23-52	3-7-61	19-6-61 నుండి 30-6-61

ప్లానులు స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయము నుండి అమ్ముకమువన్నుతో సహా రొక్కంగా చెల్లించి పైవ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఉదయం 10-00 గంటల నుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

(సయ్యద్ [illegible] అలీ)
సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి., మెదక్ సర్కిల్, హెడ్‌క్వార్టర్ హైద్రాబాద్.

ప్రాథమిక విద్యా వారోత్సవాలు

హైదరాబాదు జిల్లాలో నిర్వహణకు సన్నాహాలు

హైదరాబాదు, జూన్ 18

హైదరాబాదు జిల్లాలో ప్రాథమిక విద్యావారోత్సవాల నిర్వహణకు ఏర్పడిన జిల్లా సంఘం సమావేశము యీ నెల 15 వ తేదీన జిల్లా కలెక్టరు అధ్యక్షతన జిల్లా పరిషత్తు కార్యాలయంలో జరిగింది. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు డా. ఎం. ఎస్. లక్ష్మీ నర్సయ్య, హయాత్‌నగర్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ మధుసూదనరెడ్డి, రాజేంద్రనగర్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. పరమయ్య, మేడ్చల్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి తదితరులు సమావేశానికి హాజరైనారు.

స్వచ్ఛంద కార్యకర్తల సహాయ, సహకారాలతో, ఇంటింటికీ వెళ్ళి పిల్లల తల్లిదండ్రులకు ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకత, ప్రాముఖ్యతల గురించి నచ్చజెప్పడం ద్వారా యీ సప్తాహాన్ని జిల్లాలోని ప్రాంతాలు అన్ని గ్రామాలలోను జరపడానికి సమావేశంలో నిశ్చయించారు. ఈ ఉత్సవాలను ఇతర గ్రామాలలో జరిపించడంతో పాటు ప్రతి పంచాయతీ సమితి అధ్యక్షుడు స్వయంగా ఏడు ప్రధాన కేంద్రాలలో పిటిని నిర్వహిస్తాడు. గ్రామ పంచాయతీల సహకారంతో స్థానిక పరిస్థితుల ననుసరించి కార్యక్రమము రూపొందించవలసిందిగా యీ సంఘంవారు పంచాయతీ సమితుల అధ్యక్షులను అభ్యర్థించారు. జిల్లా పరిషత్తు, ఆయా పంచాయతీ సమితుల సాధారణ పద్ధులలో నుంచి ఉత్సవాల నిర్వహణకు రు. 900 లు మంజూరైనాయి. ఈ మొత్తం కేవలం ప్రచారం నిమిత్తమై వినియోగించబడుతుంది. వారము రోజుల పొడుగునా సాధ్యమైనన్ని ఎక్కువ గ్రామాలలో ఈ ఉత్సవాలకు హాజరు కావడానికి జిల్లా కలెక్టరు, పరిషత్తు అధ్యక్షుడు సమ్మతించారు.

కామన్‌పూర్‌లో ప్రిఎక్స్‌టెన్షియన్ బ్లాక్

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యచే ప్రారంభోత్సవం

వరంగల్, జూన్ 18

కరీంనగర్ జిల్లా కామన్‌పూర్ ప్రిఎక్స్‌టెన్షియన్ బ్లాకునకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభోత్సవం జరిపారు.

ముఖ్యమంత్రి యీ సందర్భమున ఉపన్యసిస్తూ స్థానికాభివృద్ధి పనుల నమలుపరచుటలో ప్రజలు తమ సంపూర్ణ సహకారాన్ని ప్రభుత్వానికివ్వాలని కోరారు. ప్రభుత్వంచేపట్టిన పథకాలు గ్రామీణ అభివృద్ధి పథకాలు ప్రజల సంపూర్ణ సహకారంలేకున్న ఫలవంతం కావు అని ఆయన అన్నారు.

గ్రామీణ సమాజాన్ని ఎదుర్కొనే సమస్యలు

పరిష్కారానికి ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు స్థానంకావాలని శ్రీ శంకర్‌రావు దేవ్

హైదరాబాదు, జూన్ 18

లఘుపరిశ్రమలు, కుటీరపరిశ్రమలు ఎగుమతి శాఖల మంత్రి ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామపరిశ్రమల బోర్డు ఎక్స్ ఆఫీషియో అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ యీ నెల 15 వ తేదీన జరిగిన బోర్డు ప్రత్యేక సమావేశంలో సర్వోదయ నాయకుడు శ్రీ శంకర్ రావుదేవ్‌కు స్వాగతంచెబుతూ తృతీయప్రణాళికలో "గ్రామోద్యోగ్" పథకాన్ని అమలు పరచడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ఖాదీ బోర్డుగైకొన్న చర్యలను గురించి ఆయనకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి కృషిలో జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, గ్రామ పంచాయతీలవంటి ప్రజాస్వామికమైనట్టి చట్టబద్ధమైనట్టి సంస్థలు వహించవలసిన ప్రధాన పాత్రను పరిగణనలోనికి తీసుకొనడం అవసరమని ఆయన అన్నారు. గ్రామీణ పారిశ్రామికాభివృద్ధికి సంబంధించినంతవరకు ప్రతి బ్లాకులో ప్రతి పరిశ్రమకు ఒక సహకార సంఘము వుండాలనే సూత్రాన్ని ప్రభుత్వము ఆమోదించినది. ఖాదీ, గ్రామీణ పరిశ్రమలలో సంబంధించినంతవరకు 'గ్రామోద్యోగ్' పథకం పంచాయతీసమితి సహకారసంస్థలువీలైతే ఇతరస్వచ్ఛందసంస్థలసమష్టి పద్ధతితో అమలు పరచబడుతుంది. "గ్రామోద్యోగ్" ఎన్నిక స్థాపన కొరకు రాష్ట్రస్థాయిలో ఒక సంఘం నియమించబడినదని ఆయన తెలిపారు

జీవనమార్గం

సభలో ప్రసంగిస్తూ శ్రీశంకరరావ్ దేవ్, స్వాతంత్ర్యంకోసం సాగించిన జాతీయ పోరాటంలో ఉద్దీపక శక్తిగా వున్న ఖాదీకి నలభై యేండ్ల అభివృద్ధి వుండి కూడా స్వరాజ్య సముపార్జన అనంతరం 14 ఏండ్లు గడిచిపోయినా ఖాదీ పరిస్థితి క్లిష్టదశలో వున్నదని అన్నారు ఇది నిజంగా విచారకరమనీ, ఖాదీయం దాసక్తిగలవారు యీవిషయాన్నిగురించి తీవ్రంగా ఆలోచించవలసివుందనీ ఆయనతెప్పారు. ఖాదీ అనేది వస్త్రధారణలో ఒక తీరయినది మాత్రమేగాదు. గ్రామీణ భారతానికి అదొక జీవన విధానమే. గ్రామీణ సమాజాన్ని ఎదుర్కొంటున్న ఆర్థిక, ఇతర సమస్యల పరిష్కారానికి ఒక నూతన పంథాను కనుగొనటమేఖాదీ గ్రామపరిశ్రమల కార్యక్రమం లక్ష్యం కావాలన్నారు. గ్రామీణ సమాజం యీరోజు చీలికలయిపోయింది. సమాజం అన్న పదానికన్న ఐక్యత కనీసం గుర్తయినా వుండటంలేదు. లేదా ఆభావనతగినంతగానైనా లేకపోవాలి. సమాజంలో వేతదారుడు, కుండలు చేసేవాడు, కమ్మరపనివాడు, వ్యవసాయదారుడు- వీరంతా వివిధ రకాలయినవిధులను కొనసాగించవలసిందే అయితే వారంతా అసలు సమాజానికి లోబడి వుండవలసిందే. స్థానిక స్థాయిలోనే ఒండొరుల అవసరాలు తీరేలాగా ఎవరి విధులువారు నిర్వర్తించుకుంటూ స్వయం సమృద్ధిని పోషించుకోవాలి. స్వదేశీవ్యాయంగా రూపొందాలి. గ్రామము ఏర్పడాలి అంటే దానర్థంఅదే. గ్రామీణ సమాజంలో అరకమయిన ఏకత్వంసిద్ధించాలి అంటే గాంధీజీఏదో ఒక సూత్రాన్ని పైఅధికారులు రూపొందించి పందువలవ ఫలితం వుండదని శ్రీదేవ్ వక్కాణించారు.

దేశ ప్రగతికి సమైక్యకృషి అవసరం

రాష్ట్ర పాలు, పెరుగు వర్తకుల సభలో శ్రీ కల్లూరి చంద్రమౌళి హితవు

(స్వ. విలేఖరి)

గుంటూరు, జూన్ 18

"పశు సంపదను ప్రేమ వాత్సల్యాలతో పెంచి, పోషించినంత కాలం మనకు పాడిపంటల విషయంలోకొరత లేదు పాలు తీసికొని, అమ్ముకొనటంలో ఉన్నశ్రద్ధ పశువులను శ్రద్ధా సక్తులతో పెంచుకొనే విషయంలోనూ ఉండాలి. కృత్రిమ విధానాలకు కృత్రిమ పద్ధతులకు దిగకుండా కల్తీలేని, స్వచ్ఛమైన పాలనే అమ్మండి మంచి పాలయితే ధర ఎక్కువ పెట్టడానికి ఎవరూ సంకోచించరు" అని రాష్ట్ర దేవాదాయ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, ఆంధ్రప్రదేశ్ తృతీయ పాలు, పెరుగు వర్తక మహాసభలకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ దేవరపూడి లక్ష్మయ్య మంత్రిగారికి స్వాగత ప్రసంగాన్ని సమర్పించారు శ్రీ పిడతల రంగారెడ్డిగారు (ప్లానింగు మంత్రి) రాని కారణముగా శ్రీ తెల్లాకుల జాలయ్య ఎం.ఎల్.ఏ. సభను ప్రారంభించారు

మంత్రి శ్రీ కె. చంద్రమౌళిమాట్లాడుతూ భారతదేశం అరువిచిన సామ్యవాద వ్యవస్థానిర్మాణంచాలా మహోన్నతమైనదనీ, తాను బ్రతుకుతూ ఇతరులను బ్రతకనివ్వటమే, ఈసామ్యవాద సిద్ధాంతం ఆశయమనీఅన్నారు.

"భాగ్యత అంతా ప్రభుత్వానిదే, మనకేదీలేదు అని మీరు వేసుకోగల పనులుగూడా చేయక, ప్రభుత్వమే వానిని గూడా చేసిపెట్టాలనుకుంటే దేశంముందుకుపోదు. ముందుకుపోదు అంటే, మనం బాగుపడమని అర్థం. కనుక ప్రభుత్వం, ప్రజలు కలిసి మెలిసి పనిచేసి కొన్నవాడే దేశంలోని సంపదలు పెరుగుతవి. అవేగాదు ఏ సంపద అయినా పెరుగుతుంది. ఉత్పత్తి పెరుగుతుంది. ఏదయినాసత్సంకల్పంఅంటూ ఉంటే మనం చేయలేని పని అంటూ ఉండదు. నిస్సహాయులమేనని చేతులు ముడుచుకొని కూర్చుంటే మన పతనానికి మనమే కారకులమవుతాం" అని అన్నారు మంత్రి శ్రీ కె. చంద్రమౌళి.

"ఏదేశంలోనయినా ఏమ్మెచేయటమంటే అర్థమున్నదేమోగాని అహార పదార్థాలలో స్వయంపోషకత్వంలేక, వలసినంత ఉత్పత్తి జరుగక నానా అవస్థపడుచున్న మన భారతదేశంలో సమ్మె చేయటమంటే అర్థంలేదు. పైపెచ్చు అరిష్టదాయకం. ఇంకా చెప్పాలంటే అపరాధం గూడాను."

"పూర్వ కాలంలో ఉత్పత్తి విడుదల, విక్రయం - ఇవన్నీ వ్యాపార దృష్టితో చేయబడలేదు. అందుకే ఆనాడు శాంతియుతమైన జీవితం తృప్తికరమైన జీవితం మనవారికి లభ్యమయినవి. కాని నేడు దృక్పథమే మారింది. వ్యాపారదృష్టిశప్ప మనకు వేరొకటిలేదు. నాగరికత పెరిగింది చిన్న చిన్న పనులు చేసుకోవటం గూడా తప్పుగా భావిస్తున్నాం. ధనతృష్ణ పెరిగిపోయింది. తేలిగ్గా ధనం సంపాదించాలనే కాంక్ష అధికమయినకొలదీ మోసాలు చేయటం. అవినీతికి దిగటం మామూలయింది ఇంతకన్నా నైచ్యం మరొకటిలేదు" అని అన్నారు మంత్రి శ్రీ చంద్రమౌళి.

"గోపూజ అంటే వెగటయింది ఈనాడు. మంచి సంప్రదాయాలన్నీ వెగటైపోతున్నవి. ఇదే నాగరికత క్రింద చెలామణి అవుతున్నది దేవాలయాలవద్ద గోపూజ గోవు ఆరాధన చేయించే వ్యక్తులుగాని, సంఘాలుగాని ఉంటే వారికి ప్రభుత్వం ధనమిస్తుంది. సన్నగప్రదాయాలను పిడనాడు కోవటం జాతికి శ్రేయస్కరం గాదు. సుఖకరంగాదు" అన్నారు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు.

తర్వాత శ్రీ పాశం వెంకటేశ్వర్లు శ్రీ డి. మల్లయ్య (హైదరాబాదు) ప్రసంగించారు. అనంతరం చి. లక్ష్మయ్య వందన సమర్పణ చేశారు.

శాసనసభ్యులకు అనధికార జైలు విజిటరు పదవులు

హైదరాబాద్ జూన్ 18

రాష్ట్ర అసెంబ్లీ కౌన్సిల్‌కు చెందిన తెలంగాణా ప్రాంతపు శాసన సభ్యులను వారినియోజక వర్గాలలోని సబ్ జైళ్ళకు జైళ్ళకుఅనధికార జైలు విజిటర్లుగా ప్రభుత్వం నియమించిందని తెలుస్తున్నది.

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని సభ్యులకు యీ ఉత్తర్వు దృష్ట్యా రాష్ట్రములోని జైళ్ళను సందర్శించేఅవకాశము కల్పించబడిందని తెలుస్తున్నది.

ప్రామాణిక పాఠ్యగ్రంథాల తయారీ:మాండలిక సమావేశాలు

రాష్ట్ర విద్యాశాఖల కార్యదర్శులు, డైరెక్టర్ల సమావేశం సిఫార్సులు

న్యూఢిల్లీ, జూన్ 18

రాష్ట్రవిద్యాశాఖల కార్యదర్శులు డైరెక్టర్ల సమావేశము నిన్న మధ్యాహ్నముతో ముగిసింది. భారత ప్రభుత్వ విద్యా వ్యవహారాల సలహాదారు శ్రీపి. యస్. కృపాల్ ఈసమావేశానికి అధ్యక్షత వహించారు.

పాఠ్యగ్రంథాల ఉత్పత్తి, సరఫరా, పంపిణీలకు సంబంధించిన సమస్యలను అన్ని రాష్ట్రాలు సమగ్రముగా పరిశీలించాలనీ, సెకండరీ విద్యాదశలోనూ, విశ్వవిద్యాలయ స్థాయిలోనూ వైజ్ఞానిక విద్యకు అత్యధిక ప్రాధాన్యము యివ్వాలనీ మాండలిక సమావేశాలు తరుచుగా జరగాలనీ ఈ సమావేశము సిఫార్సు చేసింది.

ఈ సమావేశము పరిశీలించిన ముఖ్యాంశాలలో పాఠ్యగ్రంథాలను గురించినది ఒకటి. ప్రాథమిక విద్యాదశలో ప్రాథమిక విద్యా విస్తరణ కార్యక్రమము ఫలితముగా కాగితానికి గిరాకీ పెరిగింది. పాఠ్యగ్రంథాలను జాతీయము చేసిన రాష్ట్రాలలో మంచి ఫలితాలు కానవచ్చాయనీ, మేలురకము పాఠ్యగ్రంథాలు లభ్యం కావడమే గాక తక్కువ ఖర్చుతో వాటిని ఉత్పత్తి చేయడము సాధ్యమైనదనీ, వెల్లడించారు. సెకండరీ విద్యాదశలో పాఠ్యగ్రంథాల రూపురేఖల విషయములో గానీ, ఆ గ్రంథాలలోని విషయాల యొక్క ప్రమాణాలు తగ్గిపోయినవనీ ముఖ్యముగా సాధారణ విజ్ఞానశాస్త్రము, సాంఘిక విజ్ఞాన శాస్త్రము గ్రంథాలలో ఈ లోపము ఎక్కువగా కన్పిస్తున్నదనీ వెల్లడించారు. అందువల్ల ప్రతి రాష్ట్రము పాఠ్యగ్రంథాల సరఫరా, ఉత్పత్తి, పంపిణీలకు సంబంధించిన సమస్యలను గురించి సమగ్ర పరిశీలన జరపాలని ఈ సమావేశము సిఫార్సు చేసింది. రాష్ట్రాలు ప్రాథమిక పరిశీలనలు జరిపిన తర్వాత కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ యిందుకు సంబంధించిన ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది. పాఠ్యగ్రంథాల ఉత్పత్తి ప్రయివేటు ప్రచురణ కర్తలు, రచయితల సహకారముతో జరగాలనీ, ముద్రణ కాగితము, ముద్రణాలయ సౌకర్యాలను కల్పిస్తామని ప్రపంచ వైజ్ఞానిక సంస్థ సహాయం చేయనున్నందుకు ఈసమావేశం హర్షాన్ని వెలిబుచ్చింది. ఈసందర్భములో అమలుజరిపే ఏ పథకానికైనా సరే ధన సహాయము చేయగలమని ప్రణాళికా రచనా సంఘము తెలియజేసింది. పాఠ్యగ్రంథాలకు అవసరమైన కాగితం ప్రస్తుతము వున్న సరుకుకు మాటికి 20, 25 వంతులు మించి వున్నది. తగినంత కాగితము విదేశాల నుంచి సరఫరా కాకపోతే రానున్న 5 సంవత్సరాలలోను దేశములో కాగితము కొరత తీవ్రతరము కాగలదు.

శాస్త్ర విద్య

సెకండరీ విద్యాదశలోనూ, విశ్వవిద్యాలయ విద్యాదశలోనూ శాస్త్ర విద్యకు తృతీయ ప్రణాళికా కార్యక్రమాలలో అత్యధిక ప్రాధాన్యము యివ్వాలనీ, అన్ని సెకండరీపాఠశాలలలోనూ సామాన్య శాస్త్రము ప్రవేశపెట్టాలనీ, లేబొరేటరీలను అభివృద్ధి పరచాలనీ. ఉన్నత శాస్త్ర విజ్ఞాన పాఠ్యగ్రంథాలను తయారుచేసి, సెకండరీ పాఠశాలలలోని వైజ్ఞానిక శాస్త్ర బోధకులను తయారు చేయడానికి ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టాలనీ యీ సమావేశము సిఫార్సు చేసింది. దేశములోని అన్ని ప్రాంతాలకూ పనికివచ్చే విధముగా రాష్ట్రానికి స్వల్పమార్పులతో శాస్త్ర విద్యా పాఠ్యగ్రంథాలు, తయారు చేయాలన్న సూచనను యీ సమావేశంలో అధిక సంఖ్యాకులు ఆమోదించారు. సెకండరీ విద్యాదశలో వైజ్ఞానిక విషయాలలో విశేష ప్రతిభగలవారిని గురించి అన్వేషణ జరగాలని కూడా యీ సమావేశము సిఫార్సు చేసింది. సైన్సు క్లబ్బులను విస్తృతపరచాలనీ, అట్టి క్లబ్బులు ప్రతి జిల్లాకూ రెండు, మూడు వుండాలనీ, జిల్లా రాష్ట్ర స్థాయిలలోనూ వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కూడా యీ సమావేశము సిఫార్సు చేసింది.

మాండలిక విశేషాలు

తృతీయ పంచవర్ష ప్రణాళికా కార్యక్రమాలను సమర్థవంతముగా నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యలను యీ సమావేశము పరిశీలించింది. ప్రస్తుత కార్యవిధానాలను, పాలక సిబ్బంది శిక్షణ వ్యవహారాను సమీక్షించాలనీ, కేంద్రము రాష్ట్రాల మధ్య యితోధిక సహకారము వుండాలనీ, మండలస్థాయిలో సమావేశాలు తరుచుగా జరగాలనీ యీ సమావేశం సిఫార్సు చేసింది. ప్రణాళికా పథకాలను మదింపు చేయడానికి ఒక కార్యక్రమంకూడా నిర్ణయించబడింది. రాష్ట్రాల ఉద్యోగుల పరస్పర పర్యటనలు ఎక్కువ కావాలన్న సూచనను సమావేశము ఆమోదించింది.

కేంద్ర విద్యా సలహా సంఘము క్రిందటి సమావేశాలలో బడిపిల్లలు చేతిసంచులకు బదులు సంచులకు తగ్గించుకునే సంచులు వుపయోగించాలని ప్రధానమంత్రి చేసిన సూచనను అమలు జరపడానికి యీ సమావేశం నిర్ణయించింది. పాఠశాలలలో పంచాయితీరాజ్యాన్ని గురించి సహకారోద్యమాన్ని గురించి ఎక్కువగా చెప్పాలని కూడా ప్రధానమంత్రి సూచించారు. ఆ విషయాన్ని గురించి యీ సమావేశము సిఫార్సు చేసింది. ప్రణాళిక పథకాలను మదింపు చేయడానికి ఒక

నగర వార్తలు

శ్రీ శృంగేరీ శంకర మఠంలో కార్యక్రమాలు

నల్లకుంట, హైదరాబాద్ శంకర మఠములో జూన్ 20న సాయంకాలం గం. 7-00 మొదలు రాత్రి 8-30వరకు శ్రీ శంకర మఠద్వారముద్ద జగద్గురు శ్రీ శంకరాచార్యస్వాముల వారికి పూర్ణకుంభముతో స్వాగతము, పాదధూళి పూజ, స్వాగతోపన్యాసములు 2 నుండి 28 వరకు ప్రతిరోజు ఉ॥ 8నుండి11గం॥శ్రీచంద్రమౌళీశ్వరునకును శ్రీ శారదాదేవికిని పూజ, 9 నుండి 10-30 శ్రీవారితో ఆంతరంగిక ప్రసంగములు, ఉపదేశములు; 10.30 నుండి 11 30 పాదపూజలు, భిక్షావందనము; సా॥ 4 నుండి 5-30 శ్రీవారితో ఆంతరంగిక ప్రసంగములు 5-30 నుండి 6-30 శ్రీవారి ప్రవచనము, 7-00 నుండి 8-00 వండితోపన్యాసములు; రా॥ 8.30 నుండి 10 శ్రీవారొనర్చు శ్రీ శారదాచంద్రమౌళీశ్వరులపూజ, ప్రసాద వినియోగము జరుగును.

ఫలించని ఆత్మహత్యా ప్రయత్నాలు

మహ్మద్ ఇబ్రాహీం అనే నిరుద్యోగి నిస్పృహతో తన జీవితాన్ని తుదముట్టించుకోవాలన్న ఉద్దేశ్యంతో ఐడిన్ ట్రాగి ప్రాణాలు తీసుకోవాలని ప్రయత్నించాడు.

ఈశ్వరమ్మ అనే 25 యేండ్ల యువతి గృహకల్లోలం కారణముగా జీవితం మీద విరక్తిచెంది డి. డి. టి. పొడరుతిని ఆత్మహత్య చేసుకొనుటకు ప్రయత్నించింది. వీరిరువురిని వైద్య చికిత్స నిమిత్తం నిన్న ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చటం జరిగిందనీ వారి దరులోలుకుంటున్నారనితెలుస్తున్నది.

వ్యభిచార నిరోధచట్టంక్రింద జరిమానాల విధింపు

వ్యభిచార నిరోధ చట్టముక్రింద పుష్ప అనే యువతికి నూరు రూపాయలు జరిమానా విధిస్తూ నగర 8 వ మేజిస్ట్రేట్ శ్రీమతి దయాదేవి తీర్పు చెప్పారు.

విటులను ఆకర్షించ ప్రయత్నిస్తుండగా పుష్పనుపార్శ్వనార్ ప్రాంతానికి చెందినపోలీసు సిబ్బందిఅరెస్టుచేసింది.

ఇదే నేరం చేసిన నూరి అనే స్త్రీకి మరో యిద్దరు యువతులకు నగర 2 వ మేజిస్ట్రేట్ శ్రీ జగన్నాథరావు విడివిడిగా రూ. 8 లు జుర్మానా విధించారు.

గోల్కొండ మిడిల్ స్కూలుస్థాయి పెరుగుదల

గోల్కొండ ప్రాంతంలో తెలుగు బోధనా భాషతో నిర్వహించబడుతున్న మాధ్యమిక పాఠశాల 1961-62 విద్యా సంవత్సరంనుంచి ఉన్నత విద్యాసంస్థగా రూపొందించ బడుతుందని యీసంవత్సరంనుంచి దానిలో 9 వ తరగతి ప్రారంభించబడుతుందని తెలుస్తున్నది.

ఈఅవకాశం కల్పించుటకు గోలకొండ ప్రాంతానికి చెందిన కార్పొరేటర్ శ్రీ సి హెచ్ శివయ్య, శ్రీ పెంటిదాస్, శ్రీమతి రోడామిస్త్రీ సంయుక్తముగా కృషిచేశారు

శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

హైదరాబాదు, జూన్ 18

సంస్కృతభాషా ప్రచార ప్రత్యేకాధికారి శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రిని కలకత్తాలో జూలై 2 నుండి 4 వరకు జరుగనున్న 28వ అఖిలభారత సంస్కృత సాహిత్య సమావేశములో పాల్గొనేందుకై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము పంపుచున్నది.

DIRECT-ON-LINE PUSH BUTTON OPERATED

AC Motor Control STARTERS UPTO 30 AMPS



- Rugged and Dust-proof Construction
- Cast-Alloy Casing
- Neat Appearance
- "Stop"-"Start" Push Button
- Single-Phasing Prevention Relay

SALES & SERVICE:
IAEC (HYD) LIMITED
GUNFOUNDRY, HYDERABAD-A. P.
Branch at:
5-1-39, Rashtrapathi Road, Secunderabad.

MANUFACTURED BY:
THE MYSORE ELECTRICAL INDUSTRIES LTD.

Associated Offices:
BOMBAY, MADRAS, CALCUTTA, BANGALORE & NEW DELHI.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సికింద్రాబాద్ డివిజన్

నెం. 60/60/3588/EAC తేది: 16-6-61

టెండర్ ప్రకటన

దిగువ పనుల నిర్వహించుటకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్, చీఫ్ ఇంజనీర్, లోకల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పబ్లిక్ హెల్త్, హౌసింగ్ బోర్డు నెం. 1 డిస్ట్రిక్టు వాటర్ వర్క్సు హైద్రాబాద్‌లో రిజిస్టరయినట్టి కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	కంట్రాక్టు మొత్తం	కోరబడిన డిపాజిట్ 2½% పైకం	పని పూర్తి చేయుటకు గడువు
1. కలాసిగూడ సందులలో 2½" మందపు పాషాదురాళ్ళు పరచుట.	3550-00	88-00	1½ నెల
2. నల్లగుట్టవద్ద "జె" టైపు మున్సిపల్ క్వార్టర్లకుల సమీపమున 2½" మందపు పాషాదు రాళ్ళతో కాలిబాట	3690-00	93-00	1½ నెల
3. సరోజినీదేవి రోడ్డులో మినర్వా టాకీసునుండి సరోజినీదేవి రోడ్డు జంక్షన్ మరియు మహాత్మా గాంధి రోడ్డులకు ఇరువైపుల 2½" మందపు పాషాద్ రాళ్ళతో కాలిబాటలు.	11640-00	290-00	3 నెలలు
4. రాష్ట్రపతిరోడ్ నుండి మహాత్మా గాంధి రోడ్డు వరకు ఇరువైపుల గల కాలిబాటల మీదగల పాషాద్ రాళ్ళ తీసివేయుట	4370-00	110-00	1½ నెల
5 మేకల బండలో పిల్లల ఆటస్థలము ఏర్పాటు చేయుట.	4030-00	100-00	1½ నెల
6. మారేడ్ పల్లిలో శ్రీ సి. డి. విద్యాకు సంబంధించిన లేబొట్‌లో కంకర రోడ్లు వేయుట.	4370-00	110-00	2 నెలలు
7. సర్దార్ పటేల్ రోడ్‌లోని వై. ఎమ్. సి. ఎ. జంక్షన్ నుండి రిజర్ హాయర్ వరకు సిమెంట్ కాంక్రీటింగ్.	8170-00	775-00	3 నెలలు
8 భూలోక్‌పూర్‌లో 12 సీట్ల ఆటో ఫ్లష్ లెట్రిన్లు 2 మరియు సెప్టిక్ టాంక్ మరియు 6" అండర్ గ్రౌండ్ కాల్వ నిర్మాణం.	14672-00	872-00	3½ నెలలు
9. చిలకలగూడ కిందిబస్తీ సందులలో సర్ ఫేస్ డ్రెయిన్ నిర్మాణం ప్రతిపాదన.	3741-00	94-00	1 నెల
10. మైలార్‌గడ్డలో ప్రస్తుతము గల డ్రెయిన్ కవరింగ్‌కు 6" మందపు కడ్డీ స్టోన్ ఏర్పాటు.	3160-00	78-00	1 నెల
11. మన్సిబాలీ సందులలో 2½" మందపు పాషాద్ రాళ్ళ కాలిబాట వేయుట	5730-00	143-00	1½ నెలలు

నోట్:- 1. టెండర్ ఫారము ప్రతిదానికి రు. 1-00 చెల్లించి ఈ కార్యాలయము నుండి పొందవచ్చును.
2. ప్లాన్ల వివరము, కంట్రాక్టు స్పెసిఫికేషనులు ఆఫీసు పని రోజులలో ఉ॥ 10-30 నుండి 5-0 గం. వరకు ఈ కార్యాలయం నుండి పొందవచ్చును.
3. టెండర్లు అడిషనల్ ఇంజనీర్ సిటి ఇంజనీర్‌కు 30-6-61 మధ్యాహ్నం 1-0 గం. వరకు అందజేయ వలెను.
4. టెండర్ ఫారములు 29-6-61 వరకు అమ్మబడును.
5. కోరబడిన డిపాజిట్ పైకం మున్సిపల్ ట్రెజరీలో నగదు చెల్లించి రసీదు టెండరువెంట జతపరుచ వలెను
6. టెండర్ దారు తనపేరును యీ డివిజన్‌లో రిజిస్టర్ చేయించని యెడల లేక రెన్యూచేయించనియెడల తన టెండరు అయోగ్యముగా పరిగణింపబడును.

(సం.) వేణుగోపాల్

సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ (అకౌంట్స్) బ్రాంచి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్.

15-6-61 అడిషనల్ కమిషనర్ తరపున హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్.

సెంట్రల్ రైల్వే నోటీసు

మిగిలిపోయిన బొగ్గు నుని 1/2" సైజు మరియు 1/4" సైజుల ముక్కలు ప్రస్తుతపు రైల్వే రేట్ల ప్రకారము గవర్నమెంటు లేక పేమీ-గవర్నమెంట్ బాడీస్ జాతీయశాఖాభివృద్ధి నిర్మాణములో వున్నట్టివి, కమ్యూనిటీ ప్రాజెక్టులు- కోఆపరేటివ్ సొసైటీలు, గ్రామీణ పరిశ్రమల కమిషన్ మున్సుగునవి మరియు స్కూళ్ళు, హాస్టల్స్, పబ్లిక్ సంస్థలకు సికింద్రాబాద్ డివిజన్‌లోని దిగువ స్టేషనులవద్ద అమ్మబడును.

కాచిగూడ	బొల్లారం	లాలాగూడ
ఫలక్‌నుమా	మేడ్చల్	ఆలేర్
ఉందానగర్	నిజామాబాద్	కాజీపేట
మనియంకొండ	పూర్ణా	డోర్నకల్
గద్వాల్	జాల్నా	మధిర
కర్నూల్ టౌన్	బోధన్	
విశాఖపట్నం		
హైద్రాబాద్		

పైన పేర్కొనబడినట్టి మిగిలిపోయిన బొగ్గు నుని ఇంకా కొన్ని ఇతర స్టేషనులలోకూడా లభించును. కొనదలచినవారు 30,000 హండ్రెడ్ వేట్స్‌వరకు డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ బ్రాంచి) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌కు క్వాంటిటీలకొరకు దరఖాస్తు చేయవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్

నేటి రాత్రి నేటి రాత్రి

సింధూర్ ఫిలింస్ సమర్పించు

ఎవరుదొంగ?

తా: బి. సరోజాదేవి, ఉదయకుమార్, వీరప్ప, రాజగోపాల్.

దర్శకత్వం: ఎమ్. ఎ. తిరుముగం. సంగీతం: కె. వి. మహాదేవన్.

ప్రభాత్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్. శ్రీనివాస్ వరంగల్.

ఆటలు: 6-10, 9-30.

(Nima) —ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

6 వ వారం!

గీతా పిక్చర్స్

ఋష్యశృంగ (తెలుగు)

చిత్రా రీగల్ లక్ష్మి

సికింద్రాబాద్. బైరతాబాద్. వరంగల్

ఆటలు: 6-00 మరియు 9-30.

—శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

మద్రాసు సినీ లేబరేటరీ సమర్పించు

జూపిటర్స్:

కత్తి పట్టిన రైతు

తా: ఎమ్. జి. రామచంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. సరోజ, టి. మధురం

కమల్ రాజరాజేశ్వరి

హైద్రాబాద్. వరంగల్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం

23.6.61 అజంతా- సికింద్రాబాద్

అన్న పూర్ణా పిక్చర్స్ విడుదల.

(Nima)

18 వ సంయుక్త వారము!

కుటుంబములకు ఉత్తమశాంతవస్తువు

ప్రసాద్ ప్రొడక్షన్స్:

సస్సురాల్

రాయల్ - హైద్రాబాద్.

ఆటలు: 3-00, 6-15, 9-30

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 6-15, 9-30.

8 వ వారం:

రమేష్ - నిజామాబాద్

7 వ వారం: రీగల్ లాతూర్.

4 వవారం!

చంద్రకాంత్ లక్ష్మి

రాయ్‌చూర్. నాందేడ్.

సైదియా- బారంగాబాద్

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golk